కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 29, నవంబర్ 2024 16 పేజీలు



# గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం

## డిఎండ్‌హెచ్‌ఓ డాక్టర్ అన్న ప్రసన్న కుమారి



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం 1994 పరిధి జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు.

2లో...

# నాణ్యమైన విద్య పేరుతో ప్రై"వేట్" దోపిడీ

కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త: ప్రైవేట్ స్కూల్స్ స్మార్ట్ దోపిడీ.. అంతా ఇంతా కాదు.. ఒక స్కూల్ తో పోలిస్తే మరో స్కూల్స్ నాణ్యమైన విద్య అందిస్తాము అంటూ స్మార్ట్ గా దోపిడీ చేస్తున్నారు. ప్రైవేట్ స్కూల్స్ దోపిడీ ఎంతలా ఉందంటే.. వచ్చే సంవత్సరం అడ్మిషన్ల కోసం, ఇప్పటి నుంచే పిల్లల తల్లిదండ్రులకు పోన్లు చేస్తూ భారీ డిస్కౌంట్ అంటూ స్కూల్స్ లో చేర్పించే ప్రయత్నాలు మొదలు పెట్టారు. వాటికి అడ్డుకట్ట వేయాల్సిన జిల్లా విద్యాశాఖ అధికారులు మా దృష్టికి వస్తె చర్యలు తప్పకుండా తీసుకుంటాము అని నిర్లక్ష్య ధోరణిలో సమాధానం చెప్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారు.

- ప్రైవేట్ స్కూల్స్‌లో ఫీజుల మోత
- కోట్లకు పడగలెత్తిన యాజమాన్యాలు
- కొరవడిన విద్యాశాఖ పర్యవేక్షణ



2 లో..

# నిరుద్యోగ యువతకు స్టడీ సెంటర్‌ల ఏర్పాటుకు కృషి

- ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి నరేందర్‌రెడ్డి
- స్టడీ మెటిరియల్ పంపిణీ
- గ్రంథలయంలో నెల రోజుల పాటు మధ్యాహ్నం భోజనం అందిస్తానని వెల్లడి
- వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగల భర్తీకి కృషి చేస్తా

2 లో..

హుజురాబాద్, ప్రభాతవార్త: రాష్ట్రంలో అన్ని స్థాయిలలో విద్యావంతులైన నిరుద్యోగులు, ఉపాధి ఉద్యోగాల కోసం, ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నారని, నిరుద్యోగ యువతకు స్వచ్ఛందంగా స్టడీ సెంటర్‌లు ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి యువతకు హామీ ఇచ్చారు. గురువారం కరీంనగర్, నిజమాబాద్ జిల్లాల పరిధిలో పలు ప్రాంతాలలో నిరుద్యోగులైన పట్టభద్రులను, ఉద్యోగులను కలిసి వారితో అనేక అంశాలపై ముచ్చటించారు. నిరుద్యోగ యువతకు పెద్ద మొత్తంలో స్టడీ మెటిరియల్ ఉచితంగా పంపిణీ చేశారు.



# పంజా విసురుతున్న చలి



- తీవ్రంగా తగ్గిన ఉష్ణోగ్రతలు
- వణుకుతున్న చిన్నారులు,వృద్ధులు
- రాత్రివేళలో చలి ఉదయం వేళలో పొగమంచు

2 లో..

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : చలి తీవ్రత పెరగడంతో కొన్ని రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఉదయం పూట పొగమంచు కురుస్తున్నది.సాయంత్రం నుంచి మొదలుకొని మరునాడు ఉదయం ఏడు గంటల వరకు చలివీస్తుండటంతో ప్రజలు వణికిపోతున్నారు. చలికాలం జరభద్రంగా ఉండాల్సిన పరిస్థితి ఉన్నది. జగిత్యాల జిల్లాలో చలితీవ్రత పెరగడంతో కొన్ని రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి.పొగమంచు కురస్తున్నది. సాయంత్రం నుంచి మొదలుకొని మరునాడు ఉదయం ఏడు గంటల వరకు, చలివీస్తుండడంతో ప్రజలు వణికిపోతున్నారు.

# నాణ్యమైన విద్య పేరుతో ప్రై"వేట్" దోపిడీ

**ఏటేటా పెంచుతున్న ఫీజులు:**

ఒక్క కరీంనగర్ పట్టణంలోనే 195 ప్రైవేట్ స్కూల్స్ ఉన్నాయంటే జిల్లాలో ఉన్న పరిస్థితులు అర్థం చేసుకోవచ్చు.ఏటేటా ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఫీజుల పెంచుతున్నారు... కేజీల పేరుతో అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తూ నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తున్నాయి. ఎల్ కేజీ చదువు పేరిట లక్షల్లో పీజులు వసూలు చేస్తున్న వారిపై చర్యలు మాత్రం శూన్యం..ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులను ప్రైవేట్ స్కూల్స్ నోటీస్ బోర్డులో ఉంచాల్సి ఉన్నప్పటికీ ఎవరు ఉంచడం లేదు...వారిపై చర్యలు కూడా జిల్లా అధికార యంత్రాంగం తీసుకోవడం లేదు. అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు.

**చదువు వ్యాపారమైంది:**

ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉండాల్సిన సదుపాయాలు ప్రైవేట్ స్కూల్స్ లో ఉండవు..కానీ ఫీజులు వసూలు చేయడంలో వారికి అడ్డు అదుపు లేకుండా పోయింది.. విద్య వ్యాపారం కాదు అటువంటప్పుడు ప్రైవేట్ విద్యాలయాలు నడిపే యజమానులు ఎలా కోట్లకు పడగలెత్తరో వారే చెప్పాలి సమాధానం మరి.. అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తూ,నిబంధనలు మాత్రం పాటించడం లేదు. ప్రైవేట్ స్కూల్స్ లో కనీస విద్యార్హతలు, అనుభవం లేని వారు కూడా బోధిస్తున్నారు..

**కొరవడిన పర్యవేక్షణ:**

చదువు ముఖ్యమే కానీ ఆ చదువు కోసం ఆస్తులు అమ్ముకోవాలి అనే నినాదంతో ప్రైవేట్ స్కూల్స్ దోపిడీ జరుగుతుంది. ప్రభుత్వ నిబంధనల మేరకు విద్య వ్యాపారం కాదు.. కానీ కరీంనగర్ జిల్లాలో చదువు వ్యాపారమే అని ఇక్కడి ప్రైవేట్ స్కూల్స్ ను చూస్తే ఇట్టే అర్థం అయిపోతుంది...విద్యార్థి ధరించే దుస్తుల నుంచి వారు చదువుకునే పుస్తకాల వరకు వారి స్కూల్స్ లోనే అమ్ముతున్నారు. వాటిపై అదికారులు మాత్రం ఉండవు..ఎందుకంటే వారికి రావాల్సిన మామూళ్ళు ప్రతి నెల వస్తుంటాయి అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..జిల్లా విద్యాశాఖ పర్యవేక్షణ లోపంతోనే ప్రైవేట్ స్కూల్స్ నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తున్నాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లాలో ప్రైవేట్ స్కూల్స్ 338, ప్రభుత్వ విద్యాలయాలు 651, కేజిబివి 14, మాడల్ స్కూల్స్ 11, సోషల్ వెల్ఫేర్ 8, మహాత్మ జ్యోతి బాపులే 11,మైనార్టీ 9 స్కూల్స్ ఉన్నాయి.. ప్రతి సంవత్సరం జిల్లాలో ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుతూ వస్తోంది...గడిచిన 10 ఏండ్ల లో 51 ప్రభుత్వ స్కూల్స్ మూత పడ్డాయని అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. ప్రభుత్వ స్కూల్స్ పిల్లలను చేర్పించడం కోసం జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలు ఏమిటో వారికే తెలియాలి...ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల లేమి, ఉపాధ్యాయుల కొరతలకు తోడు సర్కారు చదువులపై నమ్మకం సడలుతున్న పరిస్థితుల్లో పేద,మధ్యతరగతి ప్రజలు తమ పిల్లలను ప్రైవేటు బడులకు పంపుతున్నారు. ఇప్పటికైనా నిబంధనలు పాటించకుండా,అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ స్కూల్స్ పై జిల్లా విద్యాశాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

# పంజా విసురుతున్న చలి

మొదటి పేజి తురువాయి..



పొగమంచు కురుస్తున్నది.సాయంత్రం నుంచి మొదలుకొని మరునాడు ఉదయం 7 గంటల వరకు,చలివీస్తుండడంతో ప్రజలు వణికిపోతున్నారు.ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం చాలా మంది వాకింగ్,జాగింగ్ చేస్తున్నారు.చలికాలంలో ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.ఆరోగ్య నియమాలు పాటించక పోవడంతో జబ్బుల బారినపడుతారని నిపుణులు పేర్కొంటున్నారు.రోగనిరోదక శక్తి తక్కువగా ఉన్నవారు జబ్బులు బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని కాబట్టి పౌష్టికాహారం తీసుకోవాలని సూచిస్తున్నారు.చలికాలంలో చల్లని వాతావరణం వణికిస్తుంది.పరిసరాలు ఆహ్లాదకరంగా ఉంటాయి.ఈ కాలంలో ఆనందంతో పాటు జబ్బులు పొంచి ఉంటాయి.ఉదయాన్నే లేచి వాకింగ్,జాగింగ్ ఎక్కువగా చేస్తుంటారు.ముఖ్యంగా వృద్దులు,చిన్నారులు,గర్భిణీలు,చలికాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.రోజురోజుకు పెరుగుతున్న చలి తీవ్రతతో శ్వాసకోశ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు.చలికాలంలో చలి ఎక్కువగా ఉన్నప్పుడు వృద్దులు,చిన్నారులు బయట తిరగకపోవడం మంచిదని,తప్పనిసరైతే తలకు మంకీ టోపీలు,ముఖానికి మాస్కులు ధరించి బయటకు రావడం మంచిదంటున్నారు.ఈ కాలంలో గుండెకు సంబంధించిన వ్యాధులు ఉన్నవారు చలిలో ఎక్కువగా తిరుగక పోవడం చాలామంచిది అని వైద్యులు పేర్కొంటున్నారు.దీంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత ఎంత ముఖ్యమో అంత పరిసరాల,శుభ్రత చాలా ముఖ్యమని,పరిసరాలు శుభ్రంగా లేకపోవడంతో దోమలు వ్యాప్తిచెంది టైఫాయిడ్ విషజ్వరాలు బారిన పడే ప్రమాదం ఉంటుందన్నారు.తాగునీటి విషయంలో వేడి చేసుకొని కొంచెం గోరువెచ్చని నీటిని తాగాలని చల్లని వస్తువులకు దూరంగా ఉండాలని వైద్యులు ముఖ్యంగా పేర్కొంటున్నారు.ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కలుషిత నీరు తాగితే డయేరియా వ్యాపించే ప్రమాదకరంగా పరిణమిస్తుందని పేర్కొంటున్నారు.గాలి ద్వారా స్వైన్‌ఫ్లూ వంటి ప్రమాదకరమైన వ్యాధులు సోకే అవకాశాలు ఉంటాయని తెలుపుతున్నారు.మనిషిలో వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉన్న వారికి ఎక్కువగా జబ్బుల బారినపడే అవకాశం ఉంటుందని,కాబట్టి పౌష్టికాహారం రోగనిరోధక శక్తి పెంచే ఫుడ్ తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

**చలికాలంలో జాగ్రత్తలు......** చలికాలంలో ప్రతి ఒక్కరూ సరైన జాగ్రత్తలు పాటించాలి.ముఖ్యంగా చిన్నారులు,వృద్దులు,అస్తమా రోగులు,చల్లిగాలిలో మంచుపట్టిన సమయంలో బయట తిరగడం మంచిదికాదు.ముఖ్యంగా చలికాలంలో ఎసీలు,ప్యాన్లు,కూలర్లు వాడకం తగ్గించాలి.చర్మంపై అశ్రద్ధ వహించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.చలికాలంలో బయట తిరగడంతో జలుబు,జ్వరం,ఫ్లూ,వంటివి వ్యాధులు సోకితే ఆరోగ్యం పాడవుతుంది.వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి వైద్యులకు సంప్రదించి పరీక్షలు చేసుకోవాలి.జ్వరమే అని నిర్లక్ష్యం వహిస్తే వాతావరణ పరిస్థితుల కారణంగా డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ చికెన్ గున్యా,జ్వరాలు వస్తుండడంతో వ్యాధి తీవ్రమై పూర్తిగా పరిస్థితి విషమించక ముందే వైద్యులు సలహా మేరకు పరీక్షలు చేయించుకొని మందులు వాడితే అనారోగ్యాల నుండి బయటపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

# గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం

మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్నప్రసన్న కుమారీ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో ప్రస్తుతం 28 స్క్యానింగ్ కేంద్రాలు పని చేస్తున్నాయని, జిల్లాలో జరిగే ప్రతి స్కానింగ్‌కు సంబంధించి ఫారం ఎఫ్ రూపొందించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. లింగ నిర్ధారణ అరికట్టేందుకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను కార్యాలయ సిబ్బంది బృందంతో తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. గత మూడు నెలలుగా జిల్లాలోని 18 స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసి 67 ఫారం ఎఫ్‌లను ఆడిట్ చేశామని అన్నారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న ఐఆర్‌సిఎస్ జిల్లా కన్వీనర్ కావేటి రాజగోపాల్ మాట్లాడారు. ఈ సందర్భంగా అడ్వైజరీ కమిటీలో 2 నూతన స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్‌లను, 3 స్కానింగ్ కేంద్రాల రెన్యూవల్‌కు సిఫారస్సు చేశారు. ఈసమావేశంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు సరస్వతి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవీందర్, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శ్రీరాములు, డెమో వెంకటేశ్వర్లు, పిఓఎంహెచ్ఎన్ డాక్టర్ బి.వాణిశ్రీ తదితరులున్నారు.





# నిరుద్యోగ యువతకు స్టడీ సెంటర్‌ల ఏర్పాటుకు కృషి

మొదటి పేజి తురువాయి..

అంతకుముందే అణగారిన ప్రజల అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మహ్మాత్మ జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వివిద పోటీ పరీక్షలకు సిద్దమవుతున్న నిరుద్యోగ యువతి, యువకులకు స్థానిక గ్రంథాలయంలో మీరు సమయం కేటాయించి, పఠనం చేసుకుంటే నెల రోజుల పాటు మధ్యాహ్న భోజనం అందరికి అందిస్తానని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు ఉద్యోగుల, పట్టభద్రులు, మద్దతు తెలపాలని ఈ సందర్భంగా వారిని కోరారు. ఓటు నమోదు అవగాహన వారందరిలో కల్పించారు. చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించవల్సిన బాధ్యత తనపై ఉందని ఆయన అన్నారు. పోటీ పరీక్షలకు హాజరయ్యేలా ఉచిత కోచింగ్ సెంటర్‌లను కరీంనగర్, నిజామాబాద్, మెదక్ పాత జిల్లాల పరిధిలో ఏర్పాటు చేస్తానని, పోటీ పరీక్షలకు హాజరయ్యేలా ఉచిత కోచింగ్ సెంటర్‌లను నెలకొల్పుతానని ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వారికి అభయం ఇచ్చారు. యువత ఉద్యోగ, ఉపాది కల్పన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. తన సొంత ఖర్చులతో ఎమ్మెల్సీ పరిధిలోని ప్రతి జిల్లా కేంద్రంలో అధునాతన కోచింగ్ సెంటర్‌లను నెలకొల్పుతానని, యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తిచేసారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు బాసటగా నిలిచేందుకే రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు నరేందర్ రెడ్డి తెలిపారు. గతంలో ఎమ్మెల్సీగా గెలిచిన నాయకులు పట్టభద్రుల సమస్యలను విస్మరించి, పూర్తిగా రాజకీయాలకే సమయం కేటాయించారని నరేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. రానున్న పట్టభద్రుల ఎన్నికలలో తనను గెలిపిస్తే, ఉద్యోగ, నిరుద్యోగుల సమస్యలపై మండలిలో మీ అందరి గొంతుకనై గళమెత్తుతానని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. విద్యారంగ సమస్యలపై తనకు పూర్తి స్థాయిలో అవగాహన ఉందని నరేందర్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టిన అమలుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 317 జివోతో ఉద్యోగులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, వారి స్థానికతను ఆధారగా తీసుకుని, సొంత జిల్లాలకు బదిలీ అయ్యే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి కృషి చేస్తానని ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వారికి హామీ ఇచ్చారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తానని, ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డులతో పాటు మినిమం బేసిక్ సాలరీ అమలుకు కృషి చేస్తానన్నారు. ప్రైవేట్ డిగ్రీ, పిజీ కళాశాల యాజమాన్యాలు ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు విడుదలకాక, ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి చిరకాల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధుల బకాయిల విడుదలకు కృషి చేస్తానని ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యా వేత్తలు, నిరుద్యోగ యువజన సంఘాలు, ప్రైవేట్ విద్యాసంస్థల ఉపాధ్యాయులు, లెక్చరర్‌లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటున్న బాలికలకు రక్షణ కల్పించాలి

**- బాలిక నగ్న పూజల పైన సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి**
**- బిజెపి జిల్లా అధ్యక్షుడు సునీల్ రెడ్డి**



మంథని ప్రభాతవార్త
రాష్ట్ర ప్రభుత్వం బాలికల వసతి గృహాల్లో ఉండి చదువుకునే వారికి రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకోవడమే కాకుండా బాలికల వసతి గృహాలన్నిఇంటి పక్క భవనాలు ఏర్పాటు చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డిఅన్నారు. గురువారం మంథని పట్టణంలోని బిజెపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారుల నిర్లక్ష్యంతో మంథని ఎస్సీ ప్రభుత్వ బాలికల వసతి గృహంలో ఒక మైనర్ బాలిక పట్ల కొంతమంది వ్యక్తులు హాస్టల్ వంట మనిషి సహాయంతో అసభ్యకరంగా వ్యవహరించారని దీనికి బాధితులైన అందరి పైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి తర్వాత ఇంతటి స్థాయిలో ఉన్న మంత్రి శ్రీధర్ బాబు నియోజకవర్గం కేంద్రంలో ఇలాంటి అమానుష సంఘటనలు సిగ్గుచేటు అన్నారు. ఎస్సీ బాలికల వసతిగృహం ఎలాంటి రక్షణ లేకుండా అద్దె ఇంట్లో ఉండటం మూలంగా ఇలాంటి అమానుష ఘటన జరిగిందని ఆయన అన్నారు. ఎస్సీ బాలికల వసతిగృహం వెంటనే పక్క భవనంలోకి తరలించాలని అన్నారు. ఇలాంటి దుర్ఘటనకు పాల్పడినటువంటి బాధ్యతులను ఇప్పటివరకు పట్టుకోలేదని ఈ సంఘటనపై అలసత్వం ప్రదర్శించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ వసతి గృహాలకు పక్క భవనాలు నిర్మించి తల్లిదండ్రులకు ధైర్యం కల్పించాలని విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలనిఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంథని మున్సిపల్ పరిధిలో జరుగుతున్న రోడ్డు నిర్మాణంలో అండర్ డ్రైనేజ్ సిస్టం పూర్తిగా కనుమరుగైందని కేవలం కొన్ని ఏరియాలో మాత్రమే సెంట్రల్ డ్రైనేజ్ సిస్టం నిర్మించడం ఏంటని అన్ని ఏరియాల్లో సెంట్రల్ డ్రైనేజ్ సిస్టం ఏర్పాటు చేయాలని నియమ నిబంధనలును కాంట్రాక్టర్లు తుంగలో తొక్కి కాసులకు కక్కుర్తి పడి మంథని అభివృద్ధిని కాలరాస్తున్నారని ఆయన మండిపడ్డారు. బిజెపి ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్, కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ బోగోజు శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి పోతర వేణి క్రాంతి కుమార్, అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్, పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్, సాముల అశోక్, ఎడ్ల సాగర్, వోజ్జల మురళీకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ మంత్రి

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలం లోని శ్రీరాముల పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్వి మండల ఉపాధ్యక్షుడు రేవెల్లె సూర్య వివాహం బుధవారం జరగగా గురువారం శ్రీరాములపల్లెలో ఇంటి వద్ద నూతన దంపతులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆశీర్వదించారు. గ్రామానికి చెందిన గడ్డం గంగరాజు అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు .వెంట మాజీ జెడ్పిటిసి గోస్కుల జలంధర్ ,ఫ్యాక్స్ చైర్మన్ గందే మాధవరావు, బిఆర్ఎస్వి అధ్యక్షుడు ఆవాస్ చందు, మాజీ సర్పంచులు బలభక్తుల కిషన్,నల్ల శ్యాం, సల్లూరి శోభన్ గౌడ్,రఘుపతి తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర మంత్రిని కలిసిన పెద్దపల్లి ఎంపీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



కేంద్ర సివిల్ ఏవియేషన్ మంత్రి రామ్మోహన్ నాయుడును పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. రామగుండంలో ఎయిర్ పోర్టు ఏర్పాటు చేయాలని, తద్వారా పారిశ్రామిక ప్రాంతం రామగుండం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని, కొత్తగా ఇండస్ట్రీస్ వస్తాయని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఇప్పటికే రామగుండంలో ఎన్టీపీసీ, సింగరేణి, ఆర్ఎఫ్‌సిఎల్, కేశోరాం పరిశ్రమలున్నాయని తెలిపారు. రామగుండంలో ఉత్తర, దక్షణాది రాష్ట్రాలకు చెందిన వేలాది మంది ప్రజలు స్థిరపడ్డారని, వ్యాపారం, వాణిజ్యం, ఉన్నత చదువుల కోసం మెరుగైన రవాణా వ్యవస్థ కూడా ఏర్పడుతుందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి పెద్దపల్లి ఎంపీ వివరించారు.

## తెలంగాణ రాష్ట్రం దాన్యం ఉత్పత్తి దేశంలో అగ్రగామి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రం ధాన్య ఉత్పత్తిలో దేశంలో అగ్రగామి గా ఉన్నందున మనందరం గర్వపడాలని మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రా మిడి తిరుపతిరెడ్డి అన్నారు గురువారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుత అర్హులైన పేద మధ్య తరగతి రైతులకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తో ఏక మొత్తం రూపాయలు రెండు లక్షల రుణమాఫీ చేసి రైతులకు ఆనందాలు పంచిందన్నారు రైతన్న కుటుంబంలో చిరునవ్వులు చిందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమన్నారు తెలంగాణ ప్రభుత్వం ఈనెల 28 29 30 లలో" చలో మహబూబ్ నగర్" వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి మండలంలోని రైతులు రైతులు అధిక సంఖ్యలో హాజరై ఆధునిక వ్యవసాయ విధానాలను తెలుసుకొని పాటించి అధిక ఉత్పత్తి, తక్కువ ఖర్చు ,నాణ్యమైన పంటలు పండించి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, కమిటీ సభ్యులు ఎనగంటి రవి, దాగేటి రామచంద్రం, పిఏసిఎస్ డైరెక్టర్ గజనవేణ సదయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు, మార్కెట్ కార్యదర్శి ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## ఉద్యోగులకు నగదు బహుమతులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఓసిపి 3 ప్రాజెక్ట్‌లో అక్టోబర్ మాసంలో అత్యధిక ట్రిప్పులు సాధించిన రిలే ఏ షావల్, డంపర్ ఆపరేటర్లను ప్రోత్సహిస్తూ సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య నగదు బహుమతులను ఓసిపి 3 కృషి భవన్‌లో గురువారం అందజేశారు. ఉత్తమంగా పని చేస్తున్న ఉద్యోగులను సింగరేణి ఎప్పుడూ గుర్తిస్తుందని, ఇదే స్ఫూర్తిని రానున్న రోజుల్లో కూడా కొనసాగించాలని ఈ సందర్భంగా వారికి జిఎం సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఎస్ఓటూజిఎం ఎం.రాముడు, ఏరియా రక్షణాధికారి సంతోష్ కుమార్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం ఐఈ మురళీకృష్ణ, అఫిషియేటింగ్ గని మెనేజర్ పాపయ్య, షిఫ్ట్ ఇన్‌ఛార్జి అడిషనల్ మెనేజర్ కె.లక్ష్మణ రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, షిఫ్ట్ ఫిట్ సెక్రటరీ సదయ్య తదితరులున్నారు.



## పాడి పశువులతో రైతులకు అధిక లాభం

**డైరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వరరావు**

ఓదెల ప్రభాత వార్త :



దేశంలో రైతుల పరిస్థితి అంతంత మాత్రమే ఉన్నప్పటికీ పాడి పశువులతో అధిక లాభాలు పొందవచ్చని కరీంనగర్ డైరీ చైర్మన్ చెల్మెడ రాజేశ్వరరావు అన్నారు ఈ సందర్భంగా ఓదెల మండలంలోని మడక గ్రామంలో పాడి రైతులు స్వచ్ఛందంగా నిర్మించుకున్న పాలకేంద్రం నూతన భవనాన్ని పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు కేశవరెడ్డి తో కలిసి డైరీ చైర్మన్ రాజేశ్వరరావు ప్రారంభించారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గ్రామ పాల ఉత్పత్తిదారులు పొదుపు చేసుకున్న సొమ్ము సుమారు 5 లక్షల రూపాయల విలువ గల భవనాన్ని ఇందులో గ్రామ పాల ఉత్పత్తిదారుల కోరిక మేరకు భవనానికి సంస్థ నుండి ఒక లక్ష రూపాయలు ఇచ్చామని అలాగే మిగతా రూము నిర్మాణానికి ఎమ్మెల్యే సహకారంతో కృషి చేస్తానని తెలిపారు అదేవిధంగా తమ సంస్థ పక్షాన 440 కోట్ల టర్నోవర్ లో 375 కోట్ల రూపాయల ఆదాయాన్ని పాడి రైతులకు అందజేశామని అంతేకాకుండా పాడి రైతుల ఇంట్లో ఆడపిల్ల కళ్యాణానికి పుస్తెమట్టెలు, పశు బీమా, సబ్సిడీపై దాణా సరఫరా లాంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం సంఘం అధ్యక్షులు కేశవరెడ్డి తోపాటు డైరెక్టర్లు డైరీ చైర్మన్ రాజేశ్వరరావు ను ఘనంగా సన్మానించి వారికి శ్రీ మల్లికార్జున స్వామి చిత్రపటాన్ని అందజేస్తున్నారు ఈ కార్యక్రమంలో బోర్డు డైరెక్టర్ సుధాకర్ రావు, డైరీ మేనేజర్ అంజిరెడ్డి ,అసిస్టెంట్ మేనేజర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్లు సిరిశెట్టి రంజిత్ కుమార్, వి సమ్మయ్య డెయిరీ వెటర్నరీ డాక్టర్ అశోక్ ,గ్రామ పాల ఉత్పత్తిదారుల సంఘం కార్యదర్శి రాపోలు బాపూరావు డైరెక్టర్లు రవీందర్ రెడ్డి,గోదరి లక్ష్మయ్య, శంకర్ , పద్మయ్య, వన్నారెడ్డి రమేష్, రాజ కొమురయ్య, శంకరయ్య , పాడి రైతులు నోముల మాధవరెడ్డి, కోమల్ రెడ్డి, ఓదెలు, ఎడ్ల రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## బావిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

గొల్లపల్లి ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని చిల్వాకోడూర్ గ్రామ శివారులో వ్యవసాయ బావిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిలాకోడూరు గ్రామానికి చెందిన రైతు నారుమడిని దున్నే క్రమంలో నీరు పెట్టడానికి వ్యవసాయ బావి వద్ద ఉన్న కరెంటు మోటార్ పెట్టటానికి వెళ్లగా బావిలో మృతదేహం తేలియాడుతూ కనిపించింది వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బావిలోంచి బయటకు తీసి పరిశీలించారు.ఎస్సై చిర్ర సతీష్ కుమార్ కేసు నమోదు చేసి మృతదేహాన్ని మార్చురీకి తరలించి భద్రపరిచారు మృతదేహంపై ఒక చేతి పై సౌజన్య అనే పేరు ఇంకొక చేతిపై నార్త్ ఈస్ట్ దిక్కులు చూపే టాటూ ఉన్నదని నల్ల రంగు ప్యాంటు,షర్టు దరించాడన్నారు

## జీవో 317 ద్వారా స్థానికత కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలి

బుగ్గారం, నవంబర్ 28 ప్రభాతవార్త :



గురువారం రోజు స్థానిక బుగ్గారం మండలం లో వివిధ పాఠశాలలను సందర్శించి టిఆర్టిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఉత్తర్వులు 317 ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులందరికీ స్థానిక జిల్లాలకు పంపించే విధంగా ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు తుంగూరి సురేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్ కమిటీ నివేదిక సమర్పించి చాలా కాలం అవుతున్నప్పటికీ తదనుగుణమైన ఉత్తర్వులు వెలువడని కారణంగా 317 ఉత్తర్వుల బాధితులు తీవ్ర నిరాశతో వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ప్రభుత్వం వెనువెంటనే బకాయిగా ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయాలని పిఆర్సి నివేదికను వెనువెంటనే తెప్పించుకొని అమలుపరచుటకు చర్యలు చేపట్టాలని కోరారు. మధ్యాహ్న భోజన నిర్వహణ అదనపు బాధ్యతగా ఉపాధ్యాయులు నిర్వహిస్తున్నారని నిర్వహణలో ఉన్న లోపాలను ఎత్తిచూపుతూ ఉపాధ్యాయులపై క్రమశిక్షణ చర్యలు చేపట్టడం తగదని పేర్కొన్నారు మధ్యాహ్న భోజన నిర్వహణ కు కావలసిన మౌలిక వసతుల కల్పన , నిర్వాహకులకు అవగాహన కల్పించడం ద్వారా సమర్థవంతంగా నిర్వహించుటకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గజబీంకార్ గోవర్ధన్ , రాష్ట్ర కన్వీనర్ దాసరి భీమన్న, మండల బాధ్యులు చింతల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ అంబేద్కర్ కాంట్రాక్ట్ తరగతులు డిసెంబర్ నుండి ప్రారంభం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని స్థానిక ఎస్‌కెఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఆర్ అంబేద్కర్ స్టడీ సెంటర్ నందు 2024-25 మొదటి సంవత్సరంకు బిఏ మొదటి సెమిస్టర్ కాంట్రాక్టు తరగతులు వచ్చే డిసెంబర్ ఒకటవ తేది ఆదివారం ఉదయం 9.30 నుండి నిర్వహించబడునని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరిగెల అశోక్,కో ఆర్డినేటర్ అంకం గోవర్ధన్ తెలిపారు.ఇతర వివరాలను లక్ష్మణ్ 9515702804 ను సంప్రదించాలని తెలిపారు.

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## -ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

కథలాపూర్, ప్రభాతవార్త



రైతును రాజుగా చేయడం ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వేములవాడ ఎమె ్మల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో మండల నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమె ్మల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. మహబూబ్‌నగర్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో రైతులకు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆనాడు రైతులకు కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని, రైతులకు కొనుగోలు కేంద్రాలను పెట్టుంది కాంగ్రెస్‌పార్టీ అన్నారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతు రుణమాఫీ చేసామన్నారు. మళ్లీ ప్రజా ప్రభుత్వంలో ఏకకాలంలో రుణమాఫీ చేశారని, కథలాపూర్ మధ్యగా వరద కాలువ కట్టిందని కాంగ్రెస్ పార్టీయేనన్నారు. మిడ్ మానేరు, శ్రీరామసాగర్, నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టులను కట్టింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 27రోజుల్లోనే రూ.18వేల కోట్ల రుణమాఫీ చేశామని, సాంకేతిక కారణాలతో కొత్త మందికి కాలేదన్నారు. వచ్చే జనవరి నుండి రేషన్‌షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తామని, సన్నాం రకాలకు రూ. 5వందల బోనస్ ఇచ్చామన్నారు. రైతులకు సాగునీరు అందించాలని ఆనాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రూ. 1731కోట్లతో ప్రాజెక్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశ్యారన్నారు. ఆనాడు 2009 మునుపే చందుర్తి, రుద్రంగి ఫాజల్‌నగర్ ప్రాజెక్టులను పూర్తి చేస్తుకున్నామన్నారు. 2018లో నన్ను ఓడగొట్టడానికి హరీష్‌రావు 206కోట్లతో కలికోట సూరమ్మ చెరువు వద్ద శిలాఫలకం వేశారన్నారు. అనంతరం ఛలో మహబూబ్‌నగర్ రైతుపండుగ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్న గణేష్‌కు సన్మానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని నేషనల్ హాకర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు పొందిన అవార్డు గ్రహీత కటుకం గణేష్‌కు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నేటి కాలంలో రోగాలకు పాలవుతున్న వారికి రక్తదానం ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తుందని, రక్తదాన ఉద్యమాన్ని చేపట్టి కోరుట్ల పట్టణంను పేరును నలుదిశలా వ్యాపింపజేసిన గొప్ప వ్యక్తి గణేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హాకర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు షాహిద్ మొహమ్మద్ షేక్, ఉపాధ్యక్షులు అబ్దుల్ ముసావీర్, ఎండి.అహ్మద్, శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, జాను తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాస వనభోజనాలు కార్యక్రమం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



కోరుట్ల డిపో గ్యారేజీలో ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు ఆర్టీసీ ఉద్యోగులు సంస్థకు చేస్తున్న కృషికి గుర్తింపుగా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో కలిపి వన భోజనాలు కార్యక్రమాన్ని కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వన భోజనాల కార ్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలు పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, ఆఫీస్, ట్రాఫిక్, గ్యారేజ్ సూపరెండెంట్, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లను ఆదాయపు పన్ను నుండి మినహాయించాలని, పాత పెన్షన్ పథకంను పునరుద్ధరణకు పీఎఫ్, ఆర్‌డీఏ చట్టాని రద్దు చేయాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోయేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్ డిమాండ్ చ ఏశారు. తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ కోరుట్ల డివజన్ శాఖ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న పలు సమస్య లను రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని తీర్మాణం చేశారు. ఈ నెల 20 నుండి డిసెంబర్ 26వరకు కొనసాగనున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో గౌరవ భృతిగా ప్రతి నెల రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్‌పై ఆదాయపు పన్ను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పబ్బా శివానందం, రాజ్‌మోహన్, లక్ష్మీనారాయణ, సైపొద్దీన్, హన్మంతరెడ్డి, ప్రకాశ్‌రావు, గంగారాం, సాబితలి, రాజయ్య, లక్ష్మీకాంతం, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని జువ్వాడి కృష్ణారావు స్వగృహ జువ్వాడి భవన్‌లో గురువారం మహాత్మ జ్యోతిబాపూలే 134వర్ధంతి సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే కుల వ్యతిరేక సంఘ సంస్కర్త గొప్ప రచయితన్నారు. పూలే అంటరానితనం నిర్మూలన కోసం పని చేశాడని, అణగారిన ప్రజలకు సమాన హక్కులను సాధించడానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండలాధ్యక్షుడు కొంతం రాజం, నాయకులు సత్యనారాయణ, వెంకటేష్‌గౌడ్, మ్యాకల నర్సయ్య, పోతుగంటి శంకర్, ఎంఏ.నయీం, లక్ష్మీనారాయణ, ఎడ్ల రమేష్, విజయ్, కృష్ణప్రసాద్, వెంకటస్వామి, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నబీ కుటుంబానికి పరామర్శ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మహమ్మద్ నబీ సోదరుడు మహమ్మద్ అక్బర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న మరణించంతో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆయన కుటుంబానికి సంతాపం వ్యక్తం చేసి, పరామర్శించారు. ఈ పరామర్శలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొంతం రాజం, నాయకులు బర్కం చిట్టి బాబు, కటుకం రాజేశం, గంగాధర్, సయ్యద్, రాజేందర్, గంగాధర్, నసీర్, బక్కన్న, రసత్‌పాషా, రహీం, నజీర్, ప్రవీణ్, అ జ్జు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు సీసీ కెమెరాలు అందించిన జనసేన పార్టీ కార్యకర్తలు

మేడిపల్లి, ప్రభాతవార్త



మండలంలోని మన్నెగూడెం గ్రామంలోని జనసేన పార్టీ కార్యకర్తలు తాము చదువుతున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతి తరగతి గదితో పాటూ పాఠశాలలో ఆవరణలో సీసీ కెమెరాలు పెట్టించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మధుసూదన్ మాట్లాడుతూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో రూ. 35వేలువిలువ గల సీసీ కెమెరాలు పెట్టించడం చాలా సంతోషంగా ఉందని, మున్నుందు ఇలాంటి మంచి పనులు చేస్తూ ముందుకెళ్లాలని అన్నారు. కెమెరాలు పెట్టడానికి సహకరించిన జనసేన సభ్యులు అందె ప్రవీణ్, తేలు రాజ్‌కుమార్, నిరంజన్, పవన్, మహేష్, శ్రవణ్, సతీష్, ప్రతీప్, శివ, సాయిరాం, నవీన్, మహేష్, శివకుమార్, రవికుమార్, రమేష్, అరుణ్, అనీల్, శ్రీను, చందు, హనుమా ండ్ల గణేష్‌లను అభినందించారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు గోవిందారం విద్యార్థుల ఎంపిక

భీమారం, ప్రభాతవార్త

అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర ్యంలో మెట్‌పల్లిలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో జూవేలిన్ త్రో 6, 4వందల పరుగు పందెంలో మండలంలోని గోవిందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆకునూరి అశ్విత, భూపతి, అవంతిక, తుమ్మ హర్షవర్ధన్‌లు అత్యుత్తమ ప్రతిభ చూపారు. ఈ పోటీల్లో అశ్విత, అవంతికలు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్యంరెడ్డి ప్రకటించారు. విద్యార్థులు ఎంపిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అస్ఫాక్ హుస్సేన్, పీఈటీ ప్రశాంత్, ఉపాధ్యాయ బృందం సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## రోడ్లపై వాహనాలు నిలిపితే చర్యలు

### - సిరిసిల్ల ట్రాఫిక్ ఎస్ ఐ రమేష్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

సిరిసిల్ల పట్టణంలో రోడ్లపై వాహనాలను నిలిపితే చర్యలు తీసుకుం టామని ట్రాఫిక్ ఎస్ ఐ రమేష్ హెచ్చరిం చారు. గురువారం పట్ట ణంలో రోడ్లపై నిలిపి ఉంచిన వాహనాలను లాక్ వేసి జరిమానా విధిం చారు. ఈ సందర్భంగా ఎస్ ఐ రమేష్ మాట్లాడుతూ రోడ్లపై ఇష్ట మొచ్చినట్లు వాహనాలను పార్క్ చేయ డంతో ఇబ్బందులు కలుగుతున్నాయని చెప్పారు. వాహనదారులు తమ వాహనాలను రోడ్లపై పెట్టవద్దని తెలిపారు.



# రవాణా శాఖలో అధికారులు ఏజెంట్లు చరవాణితోనే పనులు

### గుట్టు చప్పుడు కాకుండా లైసెన్స్ జారీ

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :





జగిత్యాల మండలం రూరల్ గ్రామం తాటిపల్లిలో రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ నందు పూర్తిగా ఏజెంట్ల వ్యవస్థ రాజ్యమేలుతుంది. ఏజెంట్ల ద్వారా వెళ్తేనే సులువుగా పనులు జరుగుతున్నాయి.నేరుగా ఆన్‌లైన్‌లో అప్లై చేసి వెళితే ఇబ్బందులు గురికాక తప్పడం లేదు.ఏజెంట్ వ్యవస్థ రవాణా శాఖ అధికారులను శాసిస్తున్నారు.మారిన కాలానికి అనుగుణంగా ఏజెంట్లు నేరుగా ఆఫీస్ రాకుండా చరవాణి ద్వారానే అధికారులకు తమకు సంబంధించిన వ్యక్తి వివరాలు అందజేస్తూ తమ పనిని సులువుగా ముగిస్తున్నారు.ఎజెంట్లు అడిగే ముడుపులు చెల్లించని స్థితిలో ఉన్నవారు స్వయంగా ఆన్‌లైన్ ద్వారా డ్రైవింగ్ లైసెన్స్ అప్లై చేసి నేరుగా అధికారులను సంప్రదిస్తే ఏదో ఒక కారణంతో అప్లికేషన్లు రిజెక్ట్ చేయడం ఏజెంట్లను సంప్రదించి అడిగినవన్ని ముడుపులు అందజేస్తే పని సులువుగా ముందుకెళ్లడం జరుగుతుంది.ప్రతిసారి ఆఫీస్ చుట్టూ తిరగలేక ఏజెంట్లను ఆశ్రయించడం తప్ప వేరే మార్గం లేదని సగటి పౌరుడి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దాదాపుగా ఒక్కో డ్రైవింగ్ లైసెన్స్‌కి సుమారుగా 3 వేల నుండి 4 వేల వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం.పోలీసులు తనిఖీ చేసినప్పుడు డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడంతో అనేకసార్లు ఫైన్ కట్టే బదులుగా ఏజెంట్లు అడిగిన ముడుపులు చెల్లించి వేరే దారి లేక లైసెన్సు పొందడం జరుగుతుంది.దీనిపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు చేపడతారో వేచి చూడాలి.

## ఉద్యోగంలో ఒత్తిడి జయించడానికి ఆట పాటలు

**-ఉల్లాసం ఉత్సాహం కోసమే ఉద్యోగులు వనభోజనాలు**

**-జగిత్యాల ఆర్టీసి డిపో మేనేజర్ సునీత**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఆర్టీసిలో పనిచేసే డ్రైవర్లు,కండకర్లు, మెకానికల్,ఇతర సిబ్బంది విధుల్లో భాగంగా నిత్యం ఒత్తిడికి లోనవుతారని దాన్నుండి రిలీఫ్ కోసం ఆర్టీసి సంస్థ వినూత్న కార్యక్రమాలు చేపట్టిందని జగిత్యాల ఆర్టీసి డిపో మేనేజర్ జి.సునీత అన్నారు.ఆర్టీసి ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు గురువారం జగిత్యాల డిపోలో మేనేజర్ సునీత ఆధ్వర్యంలో డిపో ప్రాంగణంలో ఆర్టీసి కార్మికులకు కార్తీకమాసం వన భోజన కార్యక్రమంలో భాగంగా ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా ఆట,పాటల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎం సునీత మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసి ఎండి ఆదేశాలతో అన్నిబస్ డిపోలలో సిబ్బంది కోసం వన భోజన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. నిజ జీవితంలో బిజీగా ఉంటూ ఒత్తిడికి లోనవుతున్న ఆర్టీసి కార్మికులు కుటుంబ సభ్యులతో వనభోజనాలు పేరిట ఒకచోట కలిసి భోజనం చేయడంతో పాటు కష్ట,సుఖాల గుర్చి చర్చించుకోవడం కొంత రిలీఫ్ ఇస్తుందని డిఎం పేర్కొన్నారు.కార్మికులతో పాటు మహిళా సిబ్బంది కూడా ఆహ్లాదరకమైన వాతావరణంలో ఆట,పాటలతో రోజంతా ఉల్లాసంగా గడిపారని అన్నారు.ఇటువంటి కార్యక్రమాల ద్వారా మానసికొల్లాసం కలుగుతుందని రెట్టింపు ఉత్సాహంతో సిబ్బంది పనిచేస్తారని చెబుతూ



పాల్గొన్న ప్రతి ఒక్కరికి డిఎం సునీత కృతజ్ఞతలు తెలిపారు.ఆర్టీసి కార్మికులకు డిఎంజి సునీత స్వయంగా అన్నం వడ్డించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్ వైజర్ శ్రీనివాస్,ఆఫీస్ సూపరిండెంటెట్ జగదీశ్వరి, మెయింటెనెన్స్ ఇంచార్జ్ విజయ్,˜ సక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ శేఖర్,అద్దె బస్సుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆర్టీఏ సభ్యులు మాదాడి సుధాకర్‌రావు, పట్టణ అద్దె బస్సుల అసోసియేషన్ అధ్యక్షులు రామారావు, కండక్టర్లు, డ్రైవర్లు, మెకానికల్ సెక్యూరిటీ, సిబ్బంది,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మద్యాహ్న భోజన నాణ్యతపై అపోహలు

**- ఆందోళన పడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు**

**- భోజన తనిఖీ అధికారులను ఏర్పాటు చేయాలని కోరుతున్న తల్లిదండ్రులు**

బీర్‌పూర్,ప్రభాతవార్త :




జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో మద్యాహ్న భోజనంలో భాగంగా ఇస్తున్న ఆహార నాణ్యతపై అపోహలు విద్యార్థుల తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.ఇటీవల వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలో ఆహార కల్తీ నాణ్యత లేనిపైన సోషల్ మీడియాలో వివిధ మాద్యమాల్లో ప్రచురితమైన వార్తలతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు.మండలంలో ప్రభుత్వ పాఠశాలలో మద్యాహ్న భోజన పథకం నడుస్తుండగా ఒకటి రెండు చోట్ల ఆహార నాణ్యతపై ఇటీవల కంప్లైంట్స్ రావడంతో ముందు జాగ్రత్తగా మద్యాహ్న భోజన ఆహార నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి అన్ని పాఠశాలల్లో నిత్య తనిఖీలు నిర్వహించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**మధ్యాహ్న భోజనం తనిఖీ చేసేది ఎవరు...?**

పాఠశాలలో నిర్వహిస్తున్న మద్యాహ్న భోజన మెనూ ప్రకారం నిర్వహిస్తున్నారా లేదా ఆహారం చూసి శుభ్రతలతో వంట చేస్తున్నారా లేదా ఆహార నాణ్యతను పరీక్షించడానికి ప్రత్యేకంగా నిర్మించబడిన అధికారులు ఎవరూ లేకపోవడంతో పాఠశాల ప్రధానోపాద్యాయులు నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారు.ప్రధానోపాద్యాయులు ఇప్పటి వరకు ఆహారం నాణ్యతతో సూచి శుభ్రతలు ఎటువంటి లోపాలు రాకుండా చూసుకున్నప్పటికీ ఇటీవల జరుగుతున్న సంఘటనలతో ఆహార తనిఖీ చేయడానికి ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని విద్యార్థులు తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నాయి.గతంలో పాఠశాలకు విద్యా కమిటీలు ఉన్న సమయంలో విద్యా కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో మద్యాహ్న భోజన పథకం నడిచేది,ప్రస్తుతం మహిళా సంఘాల చైర్మన్లు ఉన్నప్పటికీ ఎక్కడ వారి ద్వారా సరైన తనిఖీ జరగడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు తెలుపుతున్నారు.ప్రధానోపాద్యాయులు పాఠశాల బాద్యతతో పాటు ఆహార నాణ్యత తనిఖీలు చేస్తున్నారు.అయినప్పటికీ విద్యార్థుల తల్లిదండ్రులు ఆహార నాణ్యతపైన రోజురోజుకు అపోహలు పెరుగుతూ,పుకార్లు షికారు చేస్తుండటంతో మండలంలో ప్రత్యేక అధికారులను నియమించి అన్ని పాఠశాలల్లో నిత్య ఆహార తనిఖీలు జరిగేలా చూస్తు ఉండాలని బీర్‌పూర్ మండల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఎస్పీని కలిసిన డిఎస్పీ

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల టిసిఆర్బీ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సురేష్ గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అశోక్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్‌కుమర్ డిఎస్పీ సురేష్ శుభాకాంక్షలు తెలిపారు.




## ధన్వంతరి జయంతి ఉత్సవాల్లో భాగంగా ధన్వంతరి హోమం

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



జిల్లా కేంద్రం,స్థానిక చింతకుంట చెరువు సమీపంలోని, సూర్యనారాయణ,ధనలక్ష్మి సహిత శ్రీధన్వంతరి దేవాలయంలో ధన్వంతరి జయంతి ఉత్సవాల్లో భాగంగా,ధన్వంతరి హోమం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు చిలక ముక్కు నాగరాజు,ఆలయ ఫౌండర్ డాక్టర్ రాజన్న,ఆలయ అధ్యక్షుడు పాల్తేపు శంకర్,కార్యదర్శి వి.శంకర్, ఆలయ ధర్మకర్త,సామాజిక కార్యకర్త,తౌటు రాంచంద్రం,భక్తులు,మాతలు పాల్గొన్నారు.అనంతరం భక్తులకు అన్నదానం అందించారు.

# జగిత్యాల వార్త



## మద్యాహ్న భోజనంను తనిఖీ చేసిన తహశీల్దార్ రామ్మోహన్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల (పురాతన)ను గురువారం జగిత్యాల అర్బన్ తహశీల్దార్ రామ్మోహన్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మద్యాహ్న భోజనం స్టాక్ రిజిస్ట్రర్,టెస్ట్ రిజిస్టర్లలను బియ్యం నిల్వలను కిచెన్ రూం,డైనింగ్ హాల్,వంట పాత్రలను.వాషింగ్ ఏరియాను తనిఖీ చేశారు.రోజు మెనూ ప్రకారం వంట చేస్తున్నారా అని విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి మద్యాహ్న భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు చంద్రకళ, పిఆర్టీయుటి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినిపల్లి ఆనందరావు, ఉపాద్యాయులుసూర్యప్రకాష్, విద్యాదేవి, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ఒడిబియ్యంతో అన్న ప్రసాదం

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



జిల్లా కేంద్రం,స్థానిక పట్టణంలో రాంబజార్ సమీపంలోని ఆర్యవైశ్య భవన్‌లోని వాసవిమాత దేవాలయంలో దసర నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి సమర్పించిన ఓడి బియ్యం భక్తులకు,పట్టణ ఆర్యవైశ్య సభ్యులకు అందరికీ అన్న ప్రసాదం కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు,ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు,జిల్లా మహిళా సంఘం కార్యవర్గ సభ్యులు,పట్టణ మహిళా సంఘం కార్యవర్గ సభ్యులు,అందరికి పట్టణ సంఘ అధ్యక్షులు తరపున కార్యవర్గ సభ్యులకు ప్రమాణ స్వీకారం,సన్మానం కూడా చేయడం జరిగింది.అధ్యక్షులు మాట్లాడుతూ అమ్మవారి ఒడిబియ్యం అన్నప్రసాదం ఇది మొదటిసారి ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహిస్తామని అందరూ సహకారంతో పట్టణ ఆర్యవైశ్య అభివృద్ధికి తోడ్పడుతానని,అందరూ సహకరించాలని కోరారు.భక్తులు,మాతలు పాల్గొన్నారు.అనంతరం భక్తులకు అన్నప్రసాదం అందించారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ బాలపల్లి గ్రామానికి చెందిన మెడపట్ల అంజలి మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఆర్థికంగా చికిత్స చేసుకోలేని స్థితిలో ఉన్నారు.ఉప్పరిపేట్ చెందిన మానుక మహేష్ కిడ్నీ సంబంధిత సమస్యతో బాధపడుతూ ఆర్థికంగా చికిత్స చేసుకునే స్తోమత లేనందువల్ల స్థానిక నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి సమస్యను తీసుకురాగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 2 లక్షల 75 వేల రూపాయల విలువగల ఎల్‌వోసిని అంజలి కుటుంబ సభ్యులకు 2 లక్షల 50 వేల రూపాయల విలువగల చెక్కును మానుక మహేష్ కుటుంబ సభ్యులకు గురువారం ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో చెట్‌పల్లి సుధాకర్‌రాజ్‌కుమార్, కత్రోజ్ గిరి గుంటి రవి,ప్రవీణ్‌రావు,శ్రీనివస్‌రావు,గంగారెడ్డి,క్రాంతి శ్రీకాంత్,శశికుమార్,మేడపట మల్లేశం,నర్సయ్య,తోట తిరుపతి, గంగరాజాం, రమేష్,సురేష్,గంగారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### -మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు లో గురువారం వ్యవసాయ ప్రజా పాలన ప్రథమ సంవత్సరం సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు కూన గోవర్ధన రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్ పల్లి మార్కెట్ యార్డులో ఈ నెల 28, 29, 30 తేదిల్లో రైతుల పండుగ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్కెట్ యార్డులో ఇప్పటి వరకు ధాన్యం దొడ్డు రకం సుమారు 10 వేలు క్వింటాళ్లు కొనుగోలు చేశామన్నారు.వేంపేట గ్రామము నందు సన్న రకం ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు ఇట్టి సన్న రకం ధాన్యం దళారాలకు అమ్మకుండా ప్రభుత్వానికి అమ్మి రూ.500 భోనస్ సద్విని యోగం చేసుకోగలరని రైతులను కోరినారు. మన తెలంగాణ ధాన్యం ఉత్పత్తిలో దేశంలో మొదటి స్థానంలో ఉన్నది. రైతులకు రుణమాఫీ ఏకకాలంలో రూ. 18, వెయ్యిల కోట్లు రుణ మాఫీ చేశామని . కాని వారికి మరల.30 న 4లక్షల మందికి రూ. 2 లక్షల వరకు ఋణం ఉన్న వారికి మాఫీ అవుతుందని తెలిపారు కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వమని రైతులను అభివృద్ధి చేసేదే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటేనని అన్నారు 29,30 తేదిలలో చలో మహబుబ్ నగర్ కార్యాక్రమములో రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమమలో పాలకవర్గ సభ్యులు అందె భవితరాణి, గోరుమంతుల ప్రవీణ్, సంగు గంగాధర్, మానాల లింగా రెడ్డ, పుల్లూరి నవీన్ కుమార్, కార్యదర్శి ఇంద్రసేనా రెడ్డి, సతీష్ కుమార్, సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## నమ్మించి ఓట్లు వేయించుకొని నట్టేట ముంచిన కాంగ్రెస్

మెట్‌పల్లి అర్బన్ ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారంటీలో అందులో ఒక మహాలక్ష్మి పథకం తప్ప మిగిలిన ఐదు పథకాలు అమలుకు నోచు కోలేదు. ఈ సందర్భంగా బిజేపి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై మాట్లాడుతూ మహిళలకు 2500 పెన్షన్ ఇప్పటికి నోచుకోలేరు రైతులకు రైతు భరోసా మొదలే కాలేదు రుణమాఫీ అరకొర చేసి రైతులను అష్ట కష్టాలు పేడుతూ కాలం వెళ్లదీస్తున్నారు రైతులను నట్టేట ముంచారు నెరవేర్చని హామీలను ఇస్తూ కొండంత ఆశ చూపి గోరంత చేసిన వైనం గా ఉందని రైతులు చర్చించుకుంటున్నట్లు పేర్కొన్నారు ఇచ్చిన హామీలన్నీ వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ మెటుపల్లి శాఖ డిమాండ్ చేస్తున్నది అన్నారు ఈ సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేంధర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబు, బిజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనికెల నవీన్, బిజేవైఎం పట్టణ అధ్యక్షులు సుంకేట



విజయ్, బిజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి బొడ్ల నరేష్, కార్యవర్గ సభ్యులు రమేశ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబీకులను పరామర్శించిన జువ్వాడి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని డబ్బా గ్రామానికి చెందినపుప్పాల రమ్య ఇటీవల మృతిచెందాగా.. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గురువారం డబ్బా గ్రామంలో మృతురాలి కుటుంబీకులను పరామర్శించారు. ఇదే గ్రామానికి చెందిన దుద్దుల లింగన్న ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందగా అయనను పరామర్శించారు. గత కొద్ది రోజుల క్రితం మరణించిన దుద్దుల జాన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ భూస రాజేశ్వర్, జాన శంకర్, దేశెట్టి జీవన్, తేలు రమేష్, రాజన్న, లింగన్న, పుప్పల శ్రీనివాస్, డాక్టర్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## పూలే సేవలు మరువలేనివి

### -జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ కుమార్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



సామాజిక, సాంఘిక, సంఘ సంస్కర్త , బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు, సామాజిక ఉద్యమ కారుడు మహాత్మ జ్యోతిరావు పూలే సమాజానికి చేసిన సేవలు మరువలేనివి అని మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ కుమార్ అన్నారు.మెటుపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెటుపల్లి కోర్టులో గురువారం పూలె వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే ఆశయాలని నేటి తరం వారు అనుసరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, జాయింట్ కార్యదర్శి రాంపల్లి జగన్, ఈసి మెంబెర్ ఒజ్జెల శ్రీనివాస్, న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, వడ్డేపల్లి శ్రీనివాస్, బర్ల లక్ష్మణ్, దయ్యా రాజారాం, గండ్ర ప్రవీణ్ రావు, కోటగిరి వెంకటస్వామి, కంతి మోహన్ రెడ్డి, ఏలేటి రామ్ రెడ్డి, బద్దం లక్ష్మారెడ్డి, గడ్డం శంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

### - మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇబ్రహీంపట్నం నందు ప్రజా పాలన ప్రథమ సంవత్సరం సందర్భంగా ఈనెల 28 నుంచి 30 వరకు రైతు పండుగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ జరిగిందన్నారు. రైతులు పండించిన సన్నవడ్లకు 500 బోనస్ చెల్లించడం జరుగుతుందని, అలాగే మండల కేంద్రంలోని మార్కెట్ యార్డుకు పాలకవర్గాన్ని ఏర్పాటు చేసి మార్కెట్ అభివృద్ధికి సుమారు కోటి రూపాయలతో ప్రణాళికలను సిద్ధం చేసి పంపించడం జరిగిందని వివరించారు. మార్కెట్ యార్డ్ కు సరుకులు తీసుకువచ్చిన రైతులకు అన్ని విధాల సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఉపాధ్యక్షులు ఎలాల వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దూదిగం గంగాధర్, పాలకవర్గ సభ్యులు బాస శ్రావణ్, గుమ్మల రమేష్, బొల్లవేణి శంకర్, దామెర శ్రీనివాస్, నాయకులు సుగుణాకర్ రావు, బండిరాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

గొల్లపల్లి ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు లో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత ఆకస్మిక తనిఖీ చేశారు.వారు మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అవుతాయన్నారు. సన్న రకాలకు 500 రూపాయల బోనస్ ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. మాచర్ వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి డాటా నమోదు చేసి కేటాయించిన రైస్ మిల్లులకు పంపించాలని అన్నారు తప్పతాలు లేకుండా చూడాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అందుబాటులో ఉండాలని ధాన్యం సేకరణ ప్రక్రి యను పారదర్శకంగానిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తహశీల్దార్ వరందన్, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ ,వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, కార్యదర్శి ఫయాజుద్దీన్,అర్ ఐ అనూష, ఏ ఇ వో లు గంగాధర్ నాయక్,కాసారపు అశ్విని,మార్కెట్ డైరెక్టర్ కట్ట లక్ష్మణరావు, కార్యాలయ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు

# మెట్‌పల్లి వార్త

## బీసీ జేఏసీ ఆధ్వర్యంలో పూలే వర్ధంతి వేడుకలు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



భారతదేశ సామాజిక సాంఘిక సంఘసంస్కర్త జ్యోతిబాపూలే 134 వర్ధంతి వేడుకలు పట్టణంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో గురు వారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్య క్రమంలో కోరుట్ల నియోజకవర్గ బీసీ జేఏసీ చైర్మన్ కన్వీనర్ పుప్పాల లింబాద్రి, నాయకులు తోగిటి అంజయ్య,ఆకుల లింగారెడ్డి, జెట్టి లింగం ,షేర్ నర్సా రెడ్డి , ఆకుల ప్రవీణ్ ,దోమకొండ రమేష్, రవి గౌడ్, జెట్టి నరేందర్, జాజాల రాజగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

### -తహసిల్దార్ ప్రసాద్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఇబ్రహీంపట్నం తహసిల్దార్ ప్రసాద్ సూచించారు. ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను తహసిల్దార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులను, పాఠశాల మధ్యాహ్న భోజనం ను పరిశీలించి నిర్వహకులకు పలు సూచనలు చేశారు. మధ్యాహ్నం భోజనం ప్రతిరోజు మెనూ ప్రాకారం వంట చేసి శుభ్రంగా పెట్టాలని సరుకులు నాణ్యతకుతో కూడిన వాటిని తీసుకువచ్చి విద్యార్థులకు పెట్టాలని సూచించారు. అనంతరం మధ్యాహ్నం భోజనాన్ని విద్యార్థులతో కలిసి తహసిల్దార్ భోజనం చేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త



మెట్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో "ఫుడ్ ఫెస్టివల్" ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు చదువుతో పాటు సరైనటువంటి పోషక విలువలను కలిగిన ఆహారం పట్ల అవగాహన కల్పించడం మరియు విద్యార్థులలోని ఆహార పదార్థాల తయారీలో ప్రతిభ మరియు సృజనాత్మకతలను ప్రోత్సహించేవిధంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ ఆర్.వెంకటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ అధికారి ఎన్ శ్రీనివాస్ ప్రారంభించి వివిధ వంటకాలను రుచి చూసి విద్యార్థులనుండి వివరాలను తెలుసుకుని వారిని అభినందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాలలో ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది విద్యార్థుల శ్రేయోభివృద్ధికి ఉచిత మద్యాహ్న భోజనం,సైన్స్ ఫెయిర్,ప్రతిభా పరీక్షలు,క్విజ్ పోటీలు,ఏకరూప దుస్తుల అమలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శవంతంగా నిలుస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నారని అభినంధించారు. స్వయంగా తయారుచేసిన రుచికరమైన, ఆరోగ్యవంతమైన సుమారు 120 రకాల వివిధ వంటకాలతో స్టాల్స్ ను విద్యార్థులు ఏర్పాటుచేసి ఆహుతులకు వడ్డించారు. ఉత్తమమైన వంటకాలను ఎంపికచేసి బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# గురుకులాలు,ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలి

**-విద్యార్థుల ప్రాణాలతో చెలగాటాలు ఆడవద్దు**

**-బిఆర్ఎస్ విద్యార్థి విభాగం**

**రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్**

**తంగళ్ళపల్లి,నవంబర్ 28,ప్రభాతవార్త:**



తంగళ్లపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు గురువారం.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరిగి పది రోజులు గడవకముందే, మాగనూరు జిల్లా పరిషత్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి 30 మంది విద్యార్థులు వాంతులు, కడుపు నొప్పితో మహబూబ్ నగర్ జిల్లా దవాఖానలో చేరిన దుస్థితి రావడం దౌర్భాగ్యం అని అన్నారు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నా, ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదు అని పేర్కొ న్నారు.తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం కనీస చర్యలకు ఉపక్రమించడం లేదు అని వాపోయారు. విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలు నీటి మూటలే అయ్యాయి అని పేర్కొన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యం వైఖరికి ఇంకెంత మంది విద్యార్థులు బలి కావాలని మండిపడ్డారు.ముఖ్యమంత్రి వెంటనే స్పందించి ఘటనలకు కారణమైన వారిని వెంటనే ఉద్యోగాల నుంచి తీసివేయాలని డిమాండ్ చేశారు.ఫుడ్ పాయిజన్ జరిగిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి అని,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులతో సమీక్ష జరిపించి గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఆహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభు త్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్,మట్టె శ్రీనివాస్, నాయకులు నవీన్,కోడం వెంకటేష్, ముద్దం అనిల్ గౌడ్,కోడి రోహిత్ సాయి, సామల, సంపత్, నిఖిల్,వినయ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.




# కెసిఆర్ నగర్ ప్రజలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలి

**-సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రమేష్ చంద్ర డిమాండ్**

**తంగళ్ళపల్లి,నవంబర్ 28,ప్రభాతవార్త:**



తంగళ్లపల్లి మండలం కెసిఆర్ నగర్ ప్రజలకు స్థానిక సంస్థలలో ఓటు హక్కు కల్పించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన ద్వారం వద్ద ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేశారు.సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు రమేష్ చంద్ర మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాలుగా కేసీఆర్ నగర్లో సుమారు 12 వందల కుటుంబాలు నివాసం ఉంటున్నారని అన్నారు. గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో కెసిఆర్ నగర్ కాలనీ వాసులకు బూత్ లు కేటాయించి ఓటు హక్కు కల్పించాలని తెలిపారు. కానీ స్థానిక సంస్థల్లో ఓటు హక్కు కల్పించకపోవడని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. కాలనీ వాసుల వద్ద నుండి ఇంటి పనులు, నల్ల బిల్లులు వసూలు చేస్తున్నారని కానీ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును మాత్రం కల్పించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం సిరిసిల్ల లోని నిరుపేద ప్రజల కోసం మండపల్లి శివారులో కేసీఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టించారని కెసిఆర్ నగర్ అని ఉండడమే ఇక్కడ ప్రజలకు శాపంగా మారిందని పేర్కొన్నారు.అందుకే ఇక్కడి ప్రజల పైన కక్ష సాధింపు చర్యలు చేపడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాకు ఓటు హక్కు కల్పించకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా కెసిఆర్ నగర్ ను ఏదో ఒక గ్రామపంచాయతీలలో విలీనం చేయాలని అన్నారు. కేసీఆర్ నగర్ లో సుమారు 4 వేలకు పైచిలుకు ఓటర్ల కు ఓటు హక్కు కల్పించే విధంగా ప్రభుత్వం,జిల్లా కలెక్టర్ చొరవ చూపి మాకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. లేదంటే కాలనీవాసులతో ఓటు హక్కు కల్పించేంతవరకు పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోవిందు లక్ష్మణ్, పులి నాగరాజు, హేమంత్, ఎండి బాబా, ముజ్జు, సతీష్ నాగనాథ్, సోహెల్ తదితరులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# డయింగ్ పరిశ్రమను ప్రభుత్వం ఆదుకోవాలి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**



డయింగ్ కాటన్ పరిశ్రమను ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐఎఫ్టియు న్యూ రాష్ట్ర అధ్యక్షులు మల్లేశం డిమాండ్ చేశారు. గురువారం ఏఐఎఫ్టియు న్యూ అనుబంధ సిరిసిల్ల సైజింగ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ , సైజింగ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం శాంతినగర్ లోని ఆదర్శ పద్మశాలి సంఘ భవనంలో యూనియన్ అధ్యక్షులు కామ్రేడ్ వల్లాల కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐఎఫ్టియు న్యూ రాష్ట్ర అధ్యక్షుల మల్లేశం ఏఐఎఫ్టియు న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ సోమిశెట్టి దశరథం హాజరయ్యారు.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు న్యూ రాష్ట్ర అధ్యక్షులు మల్లేశం మాట్లాడుతూ సైజింగ్ కార్మికులు ఎదుర్కొం టున్నటు వంటి సమస్యలు, అన్ని రంగాల కార్మికుల సమస్యల మీద సమీక్షిం చారు.సిరిసిల్లలో కాటన్ పరిశ్రమపై ఆధారపడి నడుస్తున్నటువంటి సైజింగ్ పరిశ్రమ రోజురోజుకు సంక్షోభంలో కూరుకు పోవడం వలన పరిశ్రమలో పనిచేస్తున్నటువంటి కార్మికులు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో నెట్టి వేయబడి అన్నారు. తీవ్ర దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారని, చాలీ చాలని కూలితో కుటుంబాలను వెలదీ స్తున్నరాని అన్నారు.గత ప్రభుత్వం కేవలం బతుకమ్మ చీరల మీదనే శ్రద్ధ చూపడంతో కాటన్ పరిశ్రమ కుదేలు అయినది పరిశ్రమనే నమ్ముకున్న వేలాది కుటుంబాలు రోడ్డు పాలు అవుతున్నది అన్నారు. ప్రభుత్వం కాటన్ పరిశ్రమపై దృష్టి పెట్టి ప్రభుత్వ ఆర్డర్లను కాటన్ పరిశ్రమకు ఇచ్చి కాటన్ పరిశ్రమను ఆదుకోవాలని తద్వారా పరిశ్రమపై ఆధారపడ్డ వేలాది కుటుంబాలను అనుబంధ రంగాల కార్మికులను ఆదుకొని మెరుగైన జీవన విధానాన్ని ఇవ్వాలని అన్నారు. పరిశ్రమలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు ప్రభుత్వం వైపనిచేస్తున్నటువంటి కార్మికులకు ప్రభుత్వం వైపు నుండి ప్రోత్సాహకాలు అందించి కార్మికుల పిల్లలకు ఉచిత విద్య ఉచిత వైద్యం అందించాలని ఇల్లు లేని పేద కార్మికులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బి రవీందర్ హాజరైనారు సైజింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎలిగేటి రాము సహాయ కార్యదర్శి కూరపాటి సతీష్ ఆటో కొమరయ్య యూసుఫ్ మల్లేశం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# తంగళ్ళపల్లిలో కార్తీక వనభోజనాలు

**తంగళ్ళపల్లి,నవంబర్ 28,ప్రభాతవార్త:**



తంగళ్లపల్లి మండల కేంద్రంలోని రామాలయ మిత్ర కమిటీ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం ఆవరణలో కార్తీక వనభోజనాలు చేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే రామాలయ మిత్ర కమిటీ ఆధ్వర్యంలో కార్తీక మాసంలో తులసీ దామోదరుల కళ్యాణం నిర్వహించి, కార్తీక వనభోజనాలు నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో రామాలయ మిత్ర కమిటీ,భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక వన భోజనాలకు ఆర్టీసీ ఉద్యోగులు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వీసీ అండ్ ఎండి గారి ఆదేశాల మేరకు సిరిసిల్ల డిపోలో కార్తీకమాసం వన భోజనాల కార్యక్రమాన్ని డిపో మేనేజర్ ప్రకాష్ రావు నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి వారి యొక్క భాగస్వామితో వనభోజన కార్యక్రమంలో ఆటల పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని వారి యొక్క మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇంచార్జ్ రాజేశం,ఆఫీస్ సూపరిండెంట్ నక్క శ్రీనివాస్ ,అకౌంట్స్ ఆఫీసర్ వేణు గోపాల్,మెకానికల్ ఫోర్ మెన్ హర్భజన్ సింగ్ , హెడ్ గార్డ్ రాజేందర్ రెడ్డి, వెల్ఫేర్ కమిటీ మెంబర్స్ వసంతరావు. శ్రీనివాస్. ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# డిసెంబర్ 1 నుంచి 15 వరకు కుష్టి వ్యాధి గుర్తింపు

**-జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంతరావు**

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :**

వచ్చే నెల డిసెంబర్ 1 నుంచి 15 వరకు కుష్టి వ్యాధి గుర్తింపు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంత రావు తెలిపారు. గురువారం ఐఎంఏ హాల్లో కుష్టి వ్యాధిని గుర్తించే ఉద్యమంలో భాగంగా డాక్టర్ వసంతరావు మాట్లాడుతూ డిసెంబర్ 2 నుంచి 15 వరకు ఆశా కార్యకర్తల ద్వారా గ్రామాల్లో సర్వే నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.ఈ సర్వేను ఉదయం 6 గంటల 30 నుంచి 9 గంటల వరకు చేస్తారని తెలిపారు. సర్వేలో భాగంగా ఎవరికైనా చర్మంపై తెలుపు, రాగి రంగు, ఎరుపు మచ్చలు, స్పర్శ జ్ఞానం లేకుంటే ఆశ కార్య కర్తలకు చూపించుకుంటే వారు గవర్నమెంట్ దవఖానాలో పరీక్ష చేయించి ఇది కుష్టివ్యాధా కాదా అని నిర్ధారణ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కుష్టి వ్యాధి అయితే చికిత్స ప్రారంభిస్తారని ఒకవేళ ఏదైనా చర్మవ్యాధి అయితే దానికి సంబంధించిన మందులు ఫ్రీగా ఇస్తారని తెలిపారు. ఈ మచ్చలను ( ప్రారంభ దశ కుష్టు వ్యాధి ) నిర్లక్ష్యం చేస్తే అంగవైకల్యం వచ్చే ప్రమాదం ఉందని గ్రామస్తులు కుష్టి వ్యాధి గుర్తింపు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ రజిత, శిబిర ఆ డాక్టర్లు, లెప్రసీ నోడల్ సూపర్వైజర్లు, పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.



# వ్యవసాయ కళాశాల విద్యార్థుల ధర్నా

**-హాస్టల్లో సరైన వసతులు లేవంటూ రోడ్డుపై బైఠాయింపు**

**తంగళ్ళపల్లి,నవంబర్ 28,ప్రభాతవార్త:**

తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు హాస్టల్లో సరైన వసతులు లేవంటూ రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ హాస్టల్లో లెక్కకు మించి విద్యార్థులను చేర్చుకోవడం వల్ల వసతులు సరిపోవడంలేదని ఆరోపించారు.హాస్టల్లో ఉండడం ఇబ్బందిగా ఉందని,అధికారులు స్పందించి కష్టాలను తీర్చాలని విద్యార్థులు కోరారు.ఈ అంశంపై కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవిని వివరణ కోరగా విశ్వవిద్యాలయం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థినిల రక్షణకై విద్యార్థులను తాత్కాలికంగా ఏర్పాటు చేసిన గదులలో ఉంచడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు ఇబ్బంది కలిగినప్పటికీ,బాలికల తప్పనిసరి భద్రత చర్యలో భాగంగా చేస్తున్నామని తెలిపారు.తొందరలో విద్యార్థుల కష్టాలు తీర్చడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు..



# కుంటుపడుతున్న గ్రామ పాలన

## కార్యదర్శులంత సర్వే పనుల్లో బిజీ

### గ్రామ పంచాయతీల బాధ్యతలు చూసేది ఎవరు..?

**బీర్‌పూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో గ్రామ పంచాయతీలలో గ్రామ బాధ్యతలు చూసే కార్యదర్శులు,ప్రత్యేక అధికారులు అందుబాటులో లేక ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుపుతున్నారు.పూర్తి వివరాల్లోకి వెళితే గ్రామాలలో సర్పంచ్‌ల పదవి కాలం ముగిసిన తర్వాత గ్రామ పంచాయతీల బాధ్యతలను కార్యదర్శులు ప్రత్యేక అధికారులకు అప్పగించారు.అప్పటి నుంచి కార్యదర్శులు గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు తీరుస్తున్నారు.కానీ ఇటీవల కాలంలో గత 15 రోజుల నుండి గ్రామ పంచాయతీలలో కార్యదర్శులు ప్రత్యేక అధికారులు అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలియజేస్తున్నారు.గ్రామాలలో ప్రజలకు ఏదైనా జనన మరణ ధృవీకరణ పత్రాలు,ఇంటి నిర్మాణ పర్మిషన్స్ ,ఎలక్ట్రికల్ మీటర్ పర్మిషన్లు,ఏవి అవసరమైన కార్యదర్శులు ద్వారా అనుమతి తీసుకున్న తర్వాతనే పనులు జరిగేది.కానీ గత 15 రోజుల నుండి గ్రామాలలో కార్యదర్శులు కులగణన సర్వే పనుల్లో బిజీగా ఉండటంతో ఉదయాన్నే గ్రామ పంచాయతీకి వచ్చి మరల సర్వే పనులపై వెళ్తున్నట్లు ప్రజలు తెలుపుతున్నారు.దీనికి ప్రధాన కారణం కులగణన సర్వే బాధ్యతలు కూడా కార్యదర్శులకు అప్పగించడంతో వారు గ్రామ పంచాయతీ విధులను పూర్తిగా నిర్వహించలేక సర్వే పనులు చేయలేక సతమతమవుతున్నారు.ప్రజలకు అందుబాటులో ఉండట్లేదని ప్రజలు తెలుపుతున్నారు.కులగణన సర్వే త్వరగా పూర్తి చేయాలని తీవ్ర ఒత్తిడితో కార్యదర్శులు అందరూ మండల కార్యాలయాల్లో కలెక్టర్ ఆఫీసులో సర్వే రికార్డులు పనులు మునిగితేలుతున్నట్లు ప్రజలు తెలియజేస్తున్నారు.అధికారులంతా సర్వే పనుల్లో ఉంటే గ్రామ సమస్యలను పట్టించుకునే అధికారులు ఎవరు..?



గ్రామాల్లో ప్రజలు సమస్యలను తీర్చడానికి అధికారులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**సర్వేతో కార్యదర్శులపై అదనపు భారం....** కులగణన సర్వేతో కార్యదర్శులపైన అదనపు భారం మోపడంతో పాటు త్వరగా రికార్డు పూర్తి చేయాలని పై నుండి తీవ్ర ఒత్తిడి ఉండటంతో తమ పై స్థాయి అధికారుల ఆదేశాలు తూచా తప్పకుండా పాటించాల్సిన స్థితిలో కార్యదర్శులు సర్వే పనులు నిమగ్నమై ఉన్నారు.గ్రామ పంచాయతీలలో సమస్యలను పరిశుద్ధ పనులను తమ కిందిస్థాయి వర్కర్లకు ఆదేశాలు ఇస్తూ గ్రామాలలో పరిశుద్ధలోటు లేకుండా చూసుకుంటూ తలకు మించిన భాద్యతలతో పనులు చేస్తున్నారు.ఏది ఏమైనా గ్రామ పంచాయతీల బాధ్యతలు చూడాల్సిన అధికారులు పూర్తి సమయం గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని ఉంది గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ప్రజాపాలన వారోత్సవాలపై.. కమీషనర్ సమీక్ష





### - వార్డులలో పనులు పూర్తి చేయాలి

**జమ్మికుంట, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన బాధ్యతలు చేపట్టి సంవత్సర కాలం పూర్తయిన సందర్బంగా, సబ్బండ వర్గాల ప్రజలకు మేలు జరగే విధంగా సంవత్సర కాలంలో జరిగిన సమగ్ర అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆధేశాల మేరకు డిసెంబర్ 1వ తేది నుండి 9వ తేది వరకు, ప్రజాపాలన వారోత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరపడానికి ఏర్పాట్లు చక చక జరిగిపోతున్నాయి. అందులో భాగంగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30వార్డులలో సంవత్సర కాలంగా జరిగిన అభివృద్ధిపై, వార్డుల వారిగా మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, కమీషనర్ మహ్మద్ అయాజ్‌లు, మున్సిపల్ అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. వార్డులలో ఉండే వార్డు ఆఫీసర్లు వారు కన్వీనర్‌లుగా వ్యవహరించి, వార్డులలో ఉన్న ప్రతి గ్రహించి, వార్డులో పేరుకుపోయిన అపరిశుభ్రతమైన చెత్తను తొలగించి, వార్డులను పరిశుభ్రంగా ఉంచాలని చైర్మన్ రాజేశ్వర్‌రావు, కమీషనర్ మహ్మద్ అయాజ్‌లు ఆధేశించారు. ఈ సందర్బంగా చైర్మన్ రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభించే ముందు, వాణిజ్య ప్రాంతాలలోని అన్ని చెత్త డబ్బాలను, తొట్లను శుభ్రం చేయాలని, మున్సిపల్ 30వార్డుల పరిదిలో డ్రైనేజీలో పూడికలు తీయడం రేపటి నుండి ప్రారంభమవుతుందని చైర్మన్ సూచించారు. ఈ నెల 30వ తేది 2024 మురిక కాల్వలోని ఇసుక మెటలను పూర్తి చేయాలన్నారు. స్థానికంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి కళాకారులను గుర్తించడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు. 1వ తేది నుండి 9వ తేది వరకు నిర్వహించే కార్యక్రమాలలో అన్ని ప్రాంతాలలో కళాకారులను పాల్గొనే విదంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజాపాలన పూర్తయ్యే వరకు మున్సిపల్ సిబ్బందికి ఎలాంటి సెలవులు ఇవ్వడం జరగదని కమీషనర్ మహ్మద్ అయాజ్ పేర్కొన్నారు. వాటితో పాటు ఆయా వార్డులలో ఇంటి పన్ను, నల్లపన్ను వసూళ్లు పూర్తి చేయాలని, ఇప్పటి వరకు కేవలం 49శాతం మాత్రమే పన్నులు వసూళు అయ్యాయని కమీషనర్ తెలిపారు. మిగతా బకాయి బిల్లులు సిబ్బంది ఈ తొమ్మిది రోజులలో అన్ని రకాల పన్నులు వసూళ్లు చేయాలని ఆధేశించారు. మున్సిపల్ పరిదిలోని ప్రజలు ఇంటి పన్ను, నల్లపన్ను చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, కమీషనర్ మహ్మద్ అయాజ్ పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఎఈ నరేష్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, వాణిలతో పాటు పలువురు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

### జిల్లా బి సత్యప్రసాద్

**మల్లాపూర్ ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని ముత్యంపెట్ కుస్తాపూర్ గ్రామంలో గురువారం పాక్స్, ఐకేపీ సెంటర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది, ధాన్యానికి సంబంధించిన తేమ ఏవిధంగా ఉందని పరిశీలించారు. అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉంది అని తనిఖీ చేశారు. ఇప్పటి వరకు ధాన్యం ఎంత వరకు కొనుగోలు చేశారు ఇంకా ఎంతవరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని. తేమ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అలాగే సన్నం రకం ధాన్యాన్ని కి ప్రభుత్వం ఇస్తున్న 500 బోనస్ ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు ఎప్పటికప్పుడు వారి ఖాతాలు బోనస్ ని జమ చేయాలని. అలాగే మిగతా రైతులకు ప్రభుత్వ సెంటర్ల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు .ఎప్పటికప్పుడు



ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ వేగవంతంగా రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో ,ఆర్డిఓ, శ్రీనివాస్, డిఆర్డిఓ, రఘు వరుణ్,ఎమ్మార్వో , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# కృషితోనే క్రీడలలో విజయం

### నావంతు క్రీడారంగానికి సహాయ సహకారలు అందిస్తా

### జిల్లా విద్యాశాఖ అధికారి రాము

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి రాముని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు.ఈ సందర్బంగా జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ జిల్లాలో నా వంతు క్రీడారంగానికి సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్బంగా తెలిపారు.అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాల నుండి క్రీడాకారులను తయారుచేసి జిల్లా ప్రతిష్ట పెంచాలని క్రీడల వలన స్నేహభావం పెరిగి మానసిక ఒత్తిడి విద్యార్థులకు తగ్గుతుందని,క్రీడారంగం పట్ల ప్రతి విద్యార్థి దృష్టి సారించేలా వ్యాయామ ఉపాధ్యాయులు జిల్లాలోని వివిధ అసోసియేషన్ సంఘ సభ్యులు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డి,జిల్లా ఉపాధ్యాక్షులు జి.రామదాస్,ఈ అంజయ్య,కోశాధికారి బి.కొమురయ్య,సంఘ సభ్యులు కలిసి జిల్లా విద్యాశాఖ అధికారిణి సన్మానం చేశారు.

# మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి

### నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా మెగా జాబ్ మేళా

### 50 కంపెనీల సహాయంతో ఐటీ, నాన్ ఐటీ, బ్యాంకింగ్, ఫార్మసీ, మొదలు రంగాల్లో 2000పైగా ఉద్యోగ అవకాశాలు

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రైవేట్,కార్పొరేట్ కంపెనీ రంగంలో రంగంలో ఉపాధి,ఉద్యోగ అవకాశాల్ని కల్పించేందుకు డిసెంబర్ 11వ తేదిన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో మెగా జాబ్ మేళాను జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఆవిష్కరించారు.ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ నిరుద్యోగ యువతి,యువకులను ప్రోత్సహించాలని ఉద్దేశంతోనే పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని 50 వరకు ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలు రానున్న ఈ జాబ్ మేళా ద్వారా సుమారు 2000 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు.ప్రముఖ కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.ఇంటర్వ్యూలు అనంతరం నియామకపత్రాలు అందజేస్తారని ఉత్సాహవంతులైన యువతి,యువకులు ఈ యొక్క జాబ్ వీసా మేళాను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అర్హులైన యువతి యువకులు పూర్తి వివరాలను క్యూఆర్ కోడ్ ద్వారా స్వయంగా సమర్పించి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.ఏమైనా సందేహాలు ఉంటే సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించగలరు.ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీంరావు, డిఎస్పీలు, రవీంద్రకుమార్, రఘుచందర్, రాములు, ఆర్ఐ కిరణ్‌కుమార్, పాల్గొన్నారు.







# నలుగురు శిశువుల దత్తత

**కరీంనగర్,ప్రభాతవార్త:** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశు గృహలో పెరుగుతున్న నలుగురు శిశువులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా పిల్లలు లేని దంపతులకు దత్తత ఇచ్చారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జరిగిన ఈ దత్తత కార్యక్రమం ద్వారా ఇద్దరు పురుష,ఇద్దరు ఆడ శిశువులను దత్తత ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. అందుకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, భగత్ నగర్ కరీంనగర్ లో సంప్రదించాలన్నారు. రక్త సంబంధీకుల నుండి చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలనుకునే వారు కూడా కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, డిసిపిఓ పర్వీన్, పి.ఓ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి, ఔట్ రీచ్ వర్కర్ రమేష్, సోషల్ వర్కర్ రాజేష్ పాల్గొన్నారు. "బాల్య వివాహ్ ముక్త్ భారత్" పోస్టర్ ఆవిష్కరణ : "బాల్య వివాహ్ ముక్త్ భారత్" పోస్టర్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 10 తేదీ వరకు కరీంనగర్ జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలన ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాల గురించి జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేయాలని బాల్య వివాహాల నిర్మూలన అధికారులుగా ఉన్న ఆర్డీవోలు, తహసీల్దార్లు సిడిపిఓలను ఆదేశించారు.

# కరీంనగర్ వార్త

## భగవతి చిన్నారుల క్షేత్ర సందర్శ



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** భగవతి పాఠశాల చిన్నారులు క్షేత్ర సందర్శనలో భాగంగా,గురువారం కరీంనగర్ లోని డీర్ పార్క్ ,రైల్వే స్టేషన్ , పోస్ట్ ఆఫీస్, అగ్నిమాపక శాఖలను సందర్శించారు. విద్యార్థులకు కేవలం తరగతి గదులలో బోధననే కాకుండా బయటి ప్రపంచంలోని అనేక క్షేత్రాలను చూపించడం వలన వారిలోని ఆలోచనలు పెరుగుతాయి..వివిధ శాఖల సందర్శనతో విద్యార్థులు ఎంతో ఆనందించగా వారికి అవగాహనతో పాటు ఆలోచనా విధానంలో కూడా ఎంతో అభివృద్ధి ఉంటుందని పాఠశాల చైర్మన్ రమణా రావు తెలియజేశారు.

# ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న మహిళలు





**పోలీసులు లంచాలు తీసుకుని ఇసుక ట్రాక్టర్లను వదిలేస్తున్నారు**

**మానకొండూర్, ప్రభాతవార్త :** మానేరు వాగులో నుండి నిత్యం ఇసుకను ట్రాక్టర్లలో పట్టణాలకు అక్రమంగా తరలిస్తూ డ్రైవర్లు అతివేగంగా నడపడంతో ట్రాక్టర్ల శబ్దానికి ప్రజలు ఇంట్లో జంకుతున్నామని, దుమ్ము,, దూళి తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని స్థానిక పోలీసులకు మహిళలు పలుమార్లు తెలిపిన పట్టించుకోవడంలేదని దీంతో గురువారం మానకొండూరు మండల కేంద్రంలో మహిళలు ఇసుక ట్రాక్టర్లను అడ్డుకొని ఆందోళన చేపట్టారు. మండలంలోని శ్రీనివాస్ నగర్, జగ్గయ్యపల్లి, లింగాపూర్, వెల్ది, వేగురుపల్లి, ఊటూర్ గ్రామాల మానేరు వాగులో నుండి ప్రతిరోజు నిత్యం పగలు రాత్రి తేడా లేకుండా ఇసుక ట్రాక్టర్లు నడుపుతున్నారని నిత్యం వందల ట్రాక్టర్లు రాత్రింబవళ్లు ఓవర్ స్పీడ్ తో ఇష్టరీతిగా వెళ్తున్నాయని మండిపడ్డారు. దుమ్ము ధూళితో నరకయాతన అనుభవిస్తున్నామని, రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్ని సార్లు పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. స్థానిక పోలీసులకు సమాచారం అందిస్తే వారు వచ్చి ట్రాక్టర్ల ఓనర్ల వద్ద ఒక్కొక్క ట్రాక్టర్ నుండి రూ. 500 రూపాయలను లంచాలుగా తీసుకొని ఇసుక ట్రాక్టర్లను మా ముందే వదిలేస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక ట్రాక్టర్ డ్రైవర్లు సెల్ ఫోన్ లో మాట్లాడుతూ అతివేగంగా డ్రైవింగ్ చేస్తున్నారని గతంలో పలు ప్రమాదాలు కూడా జరిగాయని తెలిపారు. రోడ్డుపై ఇసుక ట్రాక్టర్లు మెల్లగా వెళ్లాలని స్థానిక ప్రజలు తెలిపినప్పటికీ కొందరు ట్రాక్టర్ డ్రైవర్లు ప్రజలపైకి దురుసగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. వివిధ గ్రామాల మానేరు వాగులో నుండి ట్రాక్టర్లో ఇసుకను తరలిస్తూ మండల కేంద్రంలో తూర్పు దర్వాజా నుండి గడి మాల్ వైపుగా చెరువు కట్ట గల కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారి గా కరీంనగర్ పట్టణానికి ట్రాక్టర్లు వెళ్తున్నాయని తెలిపారు. ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతంలో నుండి ఇసుక ట్రాక్టర్లు అతివేగంగా వెళ్లడంతో ఏం ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నామని తెలిపారు. ఇసుక ట్రాక్టర్ల అతివేగానికి, అక్రమ రవాణాను ఇప్పటికైనా పోలీసులు రెవెన్యూ శాఖ అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని మహిళలు కోరుతున్నారు.

## గొట్టె భూపతిని పరామర్శించిన మాజీ రాజ్యసభ సభ్యుడు



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** మాజీ ఎంపీ గొట్టె భూపతి సతీమణి గొట్టె శాంత ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ వి లక్ష్మికాంతారావు, హుస్నాబాద్ మాజీ శాసనసభ్యుడు వొడితల సతీష్ కుమార్ గురువారం కరీంనగర్ లో పరామర్శించారు.శాంత మృతి పట్ల సంతాపాన్ని తెలియజేస్తూ, కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వారి వెంట జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ పేరాల గోపాలరావు, కట్టంగూరి రామచంద్రారెడ్డి,తదితరులు ఉన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే ను ఆదర్శంగా తీసుకోవాలి

**బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురు మామిడి మండలం సుందరగిరి గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా గురువారం రోజున మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సంఘ సంస్కర్త ,మానవతావాది మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా వారికి నా నివాళులు అంటూ సమాజంలో అందరూ చదువుకోవాలనే ఆలోచన ఉన్న వ్యక్తి పులే అని, తల్లిదండ్రులు ఒక పూట తినకున్నా మీ పిల్లలను మంచిగా చదివిపించాలని అప్పుడే ఆ కుటుంబం అన్ని విధాలుగా మంచిగా ఉంటుందని, తెలివి ఎవరికి సొంతం కాదు, ఏ ఒక్కరి సొత్తు కాదని అన్నారు. జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మనమంతా ఒక ప్రతిజ్ఞ తీసుకోవాలి, మనం ఏం పని చేసిన మన ధర్మాన్ని నెరవేర్చాలి, జ్యోతిరావు ఫూలే నీ స్ఫూర్తిగా తీసుకొని





ముందుకు కదలాలి, చదువు జ్ఞానాన్ని చదువు కుటుంబ ప్రగతిని మన వ్యవస్థకు బాగుంటదని అన్నారు. అందరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి సమయానికి తినాలి ఇంటి పరిసరాల్లో అవసరానికి ఉపయోగపడే మొక్కలు నాటాలి, అందరిలో మార్పు రావాలి ఆయన తెచ్చిన సంస్కరణల వల్లే ఆయన విగ్రహాన్ని పెట్టుకున్నాం.. వారి ఆలోచన విధానం ప్రకారం ముందుకు నడుచుకోవాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమం లో కరీంనగర్,సిద్దిపేట కలెక్టర్లు పమేలా సత్పతి,మను చౌదరి ,సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, ఇతర ముఖ్య నేతలు, వివిధ ప్రభుత్వ శాఖం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల పోరాట యోధుడు పూలే

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**మానకొండూర్, ప్రభాతవార్త:** సమాజంలోని రుగ్మతల వల్ల అన్నిరకాలుగా అణచివేత గురైన బడుగు, బలహీనవర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడు జ్యోతీరావు పూలే అని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు. గురువారం పూలే వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులర్పిస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం జ్యోతీరావు ఫూలే తెగించి పోరాడారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు చేసిన కృషి ఎంతో ఉదాత్త మైనదన్నారు. సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన భూమిక పోషించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. దురాచారాలను రూపుమాపటానికి అహర్నిశలు కృషి చేశారని, ఎవరు ఎన్ని రకాలుగా వేధించినా లెక్క చేయక పీడిత ప్రజల కోసం సత్యశోధక్ సమాజ్ ను స్థాపించారని, అంతేకాకుండా ప్రజలను జాగృతపర్చేందుకు దీన బంధు పత్రికను వెలువరించారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి గుర్తు చేశారు. సామాజిక రుగ్మతలను పోరుకు చదువే మార్గమని భావించిన జ్యోతీరావు ఫూలే విద్యావ్యాప్తికి, ముఖ్యంగా బహుజనలకు విద్యనందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని వారి సేవలను కొనియాడారు. మహనీయుని ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కవ్వంపల్లి పేర్కొన్నారు.



# సిఎస్ఐ చర్చిలో ఘనంగా కృతజ్ఞత కానుకల పండుగ

హుజురాబాద్, ప్రభాతవార్త:

ప్రపంచ వ్యాప్తంగా రానున్న డిసెంబర్ నెలలో క్రిస్మస్ పండుగకు ముందు అనేక చర్చిలలో దశమ భాగాల పండుగలు జరుపుకుంటారని, చర్చి నిర్వాహకులు రెవరెండ్ జాన్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో గురువారం ఘనంగా కృతజ్ఞత కానుకల పండుగ జాన్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. వ్యవసాయం చేసుకునే క్రైస్తవులు కోత కాలపు పండుగ అని, కార్మికులు, కర్షకులు, కూలీలు చేసుకునే క్రైస్తవులు కృతజ్ఞత పండుగ అని, ఉద్యోగాలు, ఉన్నత స్థానంలో ఉన్నటువంటి క్రైస్తవులు దశమ భాగాల పండుగ అని పిలుచుకుంటారని రెవరెండ్ జాన్ బాబు తెలిపారు. అధిక సంఖ్యలో క్రైస్తవులు ఈరోజు చర్చికి హాజరై ఈ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పండుగలో భాగంగా వ్యాఖ్యోపదేశం చేసినారు. ముఖ్య ప్రసంగికులుగా రెవరెండ్ సొల్లు సుదర్శనం, బైసన్ వైస్ చైర్మన కరీంనగర్ పలు సందేశాలు ఇచ్చారు. లాస్ట్ రేట్ సెక్రటరీ సొల్లు బాబు, ప్రియాంక శరత్



పలు ప్రభువుకు సంబంధించిన బోధనలు వినిపించారు. ఈ కార్యక్రమంలో గూడురు రవీందర్, సొల్లు మహేందర్, హిమవంతు, వేముల పుష్పలత, జి సురేఖ, ఎస్ సునీత, ఎస్ మహేందర్, స్రవంతి, కనకలక్ష్మిలతో పాటు అనేక మంది క్రైస్తవ సోదరులు ఈ పండుగలో పాల్గొని, పండి పంటలు, కూరగాయాలు, పండ్లు అనేక రకాలు చర్చికి తీసుకువచ్చి, సిఎస్ఐ చర్చిలో అడంబరంగా జరుపుకున్నారు.

# రైతు పండుగను ఆనందంగా జరుపుకోవాలి

### - వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ ఆర్. మల్లేశం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

ఉత్తర తెలంగాణలోనే రెండవ అతిపెద్ద మార్కెట్ యార్డ్‌గా పేరొందిన జమ్మికుంట వ్యవసాయమార్కెట్ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి ఉత్పత్తులను అధిక ధరలను క్రయవిక్రయాలు జరుపుతూ తెలంగాణలోని అన్ని మార్కెట్ యార్డులలో కంటే ఎక్కువ సదుపాయాలను కల్పిస్తూ రైతులకు అందుబాటులో ఉంటున్నామని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి సెక్రటరీ ఆర్. మల్లేశం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రైతు పండుగ మన కార్యక్రమం సందర్భంగా గురువారం జమ్మికుంట మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జమ్మికుంట మార్కెట్ యార్డ్ సిబ్బంది అన్ని సౌకర్యాలు కల్పిస్తూ రైతులకు ఎల్లవేళలా సేవా ధృక్పథంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. జమ్మికుంట మార్కెట్ ఆదాయం గతంతో పోల్చుకుంటే 2023 - 24 సంవత్సరంలో గణనీయంగా పెరిగిందని, దీనికి



సహకరించిన రైతు సోదరులు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. 75 సంవత్సరాల చరిత్ర కలిగిన మార్కెట్ కమిటికి తొలిసారి ఒక మహిళను చైర్మన్ ను నియమించడం పట్ల ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపి హర్షం వ్యక్తం చేశారు. 771 మందికి 2000 చొప్పున ప్రతి ఒక్కరికి ఏకరూప దుస్తులు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# హాస్టళ్ళ పై అధికారుల పర్యవేక్షణ కరువు

### -- జేడిఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి

హుజురాబాద్, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ స్కూల్ హాస్టల్స్ తో పాటు గురుకులాల హాస్టల్ వసతి గృహాల్లో విద్యార్థులు తినే ఆహారం పై సంబంధిత శాఖ అధికారులతో పాటు వార్డెన్ల పర్యవేక్షణ పూర్తిగా కరువైందని జనతాదళ్ (సెక్యులర్) పార్టీ జేడిఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి ఆరోపించారు. హుజురాబాద్ పట్టణంలో గురువారం ఆయన మాట్లాడుతూ.... అధికారుల నిర్లక్ష్యం వల్లనే ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులు తినే ఆహారం సరిగా లేక అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. ఇటీవల మధ్యాహ్న భోజన విద్యార్థులతో పాటు గురుకులాల్లో విద్యార్థులు కూడా అస్వస్థతకు గురై చనిపోవడం జరిగిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్ వార్డెన్ల తో పాటు శాఖాపరమైన అధికారుల పర్యవేక్షణ నిర్లక్ష్యం వల్ల



మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు పది లక్షల చొప్పున వారి కుటుంబాలను ఆదుకోవాలని, నిర్లక్ష్యం వహించిన హాస్టల్ బాధ్యుల పై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేయాలని వాసు వడ్లూరి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సీనియర్ నాయకులు సంధ్యేల వెంకన్న, కుక్కమూడి రాజేష్ కుమార్, బోనగిరి వెంకటేష్, అడికె కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్ రవి కి సన్మానం

హుజురాబాద్, ప్రభాత వార్త:

మాదిగ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో వైస్ ప్రెసిడెంట్ బోడిగ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి రొంటాల సుమన్ ఆధ్వర్యంలో గురువారం హుజురాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్ గా తునికి రవి (వకీలు) ఎంపికైనందన ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామ్ శంకర్ గౌడ్, కౌన్సిలర్ ముక్క రమేష్, వేల్పుల రత్నం, వేల్పుల ప్రభాకర్, ఎర్ర రాజు, కండె తిరుపతి, మార్త రవీందర్, మోరె సతీష్, బండ కిషన్, బొడ్డు ఐలయ్య, మట్టెడ ప్రకాష్, తునికి సమ్మయ్య, రామ్ రాజేశ్వర్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రాజీ మార్గమే రాజమార్గం

### -- సిఐ వరంగంటి రవి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

రాజీమార్గమే రాజ మార్గమని జమ్మికుంట సిఐ వరంగంటి రవి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 14న అన్ని కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు కోర్టులలో పెండింగ్ లో ఉన్న కేసులను జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని సిఐ తెలిపారు. పరిష్కరించుకోగలిగిన సివిల్ భూతగాదాలు, క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాద కేసులు, వైవాహిక తగాదాలు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. కక్షదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కక్షదారులకు సూచించారు.





# దీక్ష దివాస్ విజయవంతం చేయండి

వీణవంక, ప్రభాత వార్త:

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు నేడు జరగబోయే దీక్ష దివాస్ కార్యక్రమం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట భారీ ఎత్తున చేపట్టనున్నామని మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 26 గ్రామాలలో ఉన్నటువంటి బిఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# నేటి నుండి రాష్ట్రస్థాయి హాకీ పోటీలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



నేటి నుండి 29 వ తేది నుండి డిసెంబర్ ఒకటో తేది వరకు హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో రాష్ట్రస్థాయి అండర్ 14 బాలబాలికల హాకీ పోటీలు ప్రారంభం కానున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ జనార్ధన్ రావు అన్నారు. గురువారం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో హాకీ పోటీల ఏర్పాట్లను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 68వ రాష్ట్రస్థాయి అండర్ 14 బాలబాలికల క్రీడోత్సవాల ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. క్రీడాకారులకు వసతి కల్పించిన పాఠశాలలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. భోజన వసతి కల్పించే ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు హుజురాబాద్ ఎస్‌జిఎఫ్ కార్యదర్శి సొల్లు సారయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, పిడి రవి కుమార్, చిరుత శ్రీనివాస్, అనిల్, భాగ్యలక్ష్మి, రేణుక, శేఖర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో ప్రారంభమైన స్ట్రక్చర్ సమావేశం

### - సమస్యలపై చర్చించిన గుర్తింపు సంఘం నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త:

సుదీర్ఘ కాలం తరువాత సింగరేణిలో 50వ స్ట్రక్చర్ సమావేశంలో కొత్తగూడెంలో గురువారం ప్రారంభమైంది. ఈ సమావేశంలో సమస్యలపై అధికారులతో గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ చర్చించారు. ఇందులో ప్రధానంగా మైనింగ్ స్టాఫ్ సూపర్ వైజర్స్, ట్రేడ్‌మెన్ ఇపి ఆపరేటర్లకు మెడికల్ అన్‌ఫిట్ అయితే వారికి సూటబుల్ ఎంప్లాయిమెంట్ ఇవ్వడంపై చర్చించామని, మైనింగ్ టెక్నికల్ సూపర్ వైజర్లకు మెడికల్ అన్‌ఫిట్ అయితే సూటబుల్ ఎంప్లాయిమెంట్ ఇవ్వడానికి అంగీకారం కుదిరిందని తెలిపారు. డిస్మిస్ అయిన జేఎంఇటిలను, అందర్ని తిరిగి జెంఇటిలుగా తీసుకోవడానికి అంగీకరించారని, మిగతా డిస్మిస్ అయిన వారిని కమిటీ వేసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రైవేట్ వారితో నడిపిస్తున్న క్యాంటీన్లను కంపెనీ నడపటానికి అంగీకరించారని, ఈపి ఆపరేటర్లకు డి టూ సి, సిటూబి ఖాళీలతో నిమిత్తం లేకుండా టైం బౌండ్ ప్రమోషన్లు ఇవ్వడానికి అంగీకరించారని, మెరిట్ స్కాలర్‌షిప్‌లను గతంలో 2000 ర్యాంక్ ఉంటే, దీన్ని 8వేల ర్యాంక్ వరకు ఇవ్వడానికి ఒప్పుకున్నారని, తదితర సమస్యలపై సమావేశంలో చర్చించి ఏకాభిప్రాయంకు వచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్ట్రక్చర్ కమిటీ సభ్యులు మిరియాల రంగయ్య, కె.సారయ్య, కె.వీరభద్రయ్య, వైవిరావు, ముస్కె సమ్మయ్య, మడ్డి ఎల్లయ్య, వంగ వెంకట్, రామ్ గోపాల్, అక్బర్ అలీ, తదితరులున్నారు.

# సింహగర్జనను జయప్రదం చేయండి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

మాలల ఐక్యతను చాటేందుకు హైదరాబాద్‌లో జరగనున్న సింహగర్జనను జయప్రదం చేయాలని మాల సంఘం యైటింక్లయిన్‌కాలనీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం కాలనీలో జరిగిన మాల కుల బాంధవుల సమావేశంలో పలువురు మాట్లాడారు. డిసెంబర్ 1న హైదరాబాద్‌లోని జింఖానా గ్రౌండ్‌లో జరగనున్న మాలల సింహగర్జనకు మాల కుల బాంధవులు కుటుంబ సమేతంగా హాజరై ప్రభుత్వాలకు మాలల సత్తా చాటాలని పిలుపునిచ్చారు. 1న ఉదయం 8గంటలకు కాలనీ నుంచి బస్సు బయలు దేరుతుందని, హైదరాబాద్‌లో 12గంటలకు సింహగర్జన కార్యక్రమం ఉంటుందని, మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేదరి నర్సింగ రావు, ఒరం సురేష్, చెలిమెల శ్రీనివాస్, బైరం సదానందం, మేదరి రవితేజ,



కంక శ్రావణ్ కుమార్, కాటం భాస్కర్, దుబాసి కార్తీక్, పలిగి హరికిషన్ తదితరులున్నారు.

# వైభవంగా గోదావరి నదిమతల్లికి హారతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కో కన్వీనర్ క్యాతం వెంకట రమణ ఆధ్వర్యంలో స్థానిక గోదావరి తీరాన వైభవంగా నదిమతల్లికి హారతి కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన సమితి అధ్యక్షులు డాక్టర్.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి, గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మివాణి, డెంటిస్ట్ రమ్య చిరంజీవులు, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒజ్జల వెంకటేశ్వర శర్మ నేతృత్వంలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి, గోదావరి తల్లికి నక్షత్ర హారతి, కర్పూర హారతి, దూప హారతి, ఏకహారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి నాయకులు ఈసంపల్లి వెంకన్న, కృష్ణమూర్తి, ఉత్సవ సమితి నాయకులు నలుమాస సత్తయ్య, తాటిపల్లి వెంకన్న, గుండ మంజూల, అంశాల వీరేశం, పొన్నం ఆంజనేయులు గౌడ్, కోడూరి రమేష్, శైలజ, రజిత, కృష్ణప్రియ, పద్మ తదితరులున్నారు.

## 4 న పెద్దపెల్లిలో సీఎం సభకు పెద్ద ఎత్తున తరలి రావాలి

**- పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

డిసెంబర్ 4న పెద్ద పల్లి పెద్ద కల్వలలో ని కలెక్టరేట్ ఎదురుగా ఖాళీ స్థలంలో నిర్వహించే నిరుద్యోగ విజయోత్సవ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు హాజరవుతున్నారని జిల్లాలోని యువకులు, కాంగ్రెస్ నాయకులు,కార్య కర్తలు, రైతులు,కర్షకులు పాల్గొని సభను విజయ వంతం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. ఒక సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 ఏళ్లలో చేయనిది, కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి 11 నెలల్లో అభివృద్ధి చేసి చూపించారని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను కార్యకర్తలు ఇంటింటికి ప్రజల్లోకి తీసుకెళ్లా లని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. ఈ సభలో గ్రూప్ 4, ఇతర వివిధ పోటీ పరీక్షలకు కింద ఎంపికైన 9 వేల మది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ మున్సిపల్ ప్రకాష్ రావు ఉన్నారు.



## భగవద్గీత కంఠస్థ పోటీలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఎన్టీపీసీ విశ్వభారతి హైస్కూల్‌లో గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్థ పోటీలు గురువారం జరిగాయి. ఎన్టీపీసీలోని విశ్వభారతి, సెయింట్ జోసెఫ్ హైస్కూల్, నవోదయ హైస్కూల్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్, సాయి విద్యాలయం తదితర పాఠశాలలకు చెందిన 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా గీతా ప్రచార సమితి తరుపున వేపూరి రాములు గౌడ్, సత్యనారాయణ, లక్ష్మణ్, స్వామి పాల్గొన్నారు. విశ్వభారతి విద్యా సంస్థల అధినేత బందారపు యాదగిరి గౌడ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. కాగా ఈ పోటీల్లో జశ్వంత్, నిక్షిప్త, మేఘన, వివేష్, అక్షర, నితిక్, ఆధ్య, పూనం, మనస్విని వివిధ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారు అభినందించారు.

## షార్ట్ సర్క్యూట్ తో పశుగ్రాసం దగ్ధం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



షార్ట్ సర్క్యూట్ తో పశుగ్రాసం దగ్ధం వివరాలు ఇలా ఉన్నాయి మండలం లోని గంగారం గ్రామ పంచాయితీ పరిధిలోని ఉసన్న పల్లె గ్రామానికి చెందిన ముస్కు రాయ మల్లు పశుగ్రాసం గురువారం ట్రాక్టర్లు లో తీసుకువస్తుండగా గంగారం ఎస్సీ కాలనీ వద్ద విద్యుత్తు 11 కెవి తీగలు కిందికి ఉండడంతో పశుగ్రాసానికి విద్యుత్ తీగలు తగిలి షార్ట్ సర్క్యూట్ తో మంటలు లేచాయి దీంతో పశుగ్రాసం పూర్తిగా దగ్ధమైంది ట్రాక్టర్ టైర్లు మంటల్లో కాలిపో యాయి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ సంఘటన జరిగిందని పలువురు ఆరోపిస్తున్నారు

## తహసిల్దార్ కార్యాలయానికి 50 లక్షల మంజూరు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త :



మండల కేంద్రంలో నూతన తహసిల్దార్ కార్యాలయానికి 50 లక్షలు మంజూరైనట్లు మండల మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ తెలిపారు తాసిల్దార్ కార్యాలయం పూర్తిగా శిథిలమై వర్షాకాలంలో వర్షపు నీరు కార్యా లయంలోని చేరి రికార్డులు ఫర్నిచర్ దెబ్బతింటుంన్నా యని పెద్దపల్లి ఎమ్మెల్యేఎమ్మెల్యే విజయ రమణరావు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన తక్షణమే స్పందించి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో మాట్లాడి 50 లక్షల రూపాయలు మంజూరు చేయించారు నిధులు మంజూరు చేయడానికి కృషి చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు కు మండల కాంగ్రెస్ నాయకులతో పాటు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సిపిఐ మండల కార్యదర్శి స్వామి

ఓదెల ప్రభాత వార్త.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నటువంటి పథకాలను పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటూ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతున్నాయా లేవా అని నిత్యం ప్రజల్లో ఉంటూ అన్ని గ్రామాలలో పూర్తిస్థాయిలో సర్వే చేసుకుంటూ మన పెద్దపెల్లి జిల్లా ను అభివృద్ధి పథకంలో ముందుకు నడుపుతూ అదేవిధంగా ఈ మధ్యకాలంలో జిల్లా కేంద్రంలో ని ప్రభుత్వ ఆసుపత్రిలో 15 లక్షల రూపాయలు పెట్టి నిరుపేద ప్రజలకు కంటి ఆపరేషన్ మరియు ఇతర వ్యాధులను బాగు చేసే విధంగా కృషిచేసి అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి నిత్యం సందర్శిస్తున్నటు వంటి మన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు సిపిఐ ఓదెల మండల కార్యదర్శి కామ్రేడ్ కోడం స్వామి హరిత మొక్కను అందజేసి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# పెద్దపల్లి వార్త



## ప్రభుత్వ పాఠశాలకు బెంచీలు అందించిన లయన్స్ క్లబ్

పెద్దపల్లి రూరల్ ప్రభాతవార్త:



మండలంలోని మారేడుగొండ ప్రభుత్వ పాఠశాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఎంజెఎఫ్ ఆద్వర్యంలో బెంచీలు వితరణ చేశారు. జోనల్ ఛైర్మన్ లయన్ రేకులపల్లి శశాంక ఆర్థిక సహకారంతో 45 వేల రూపాయల విలువ గల 25 డెస్క్ బెంచీలను గురువారం పాఠశాలకు అందించారు. విద్యార్థుల సౌకర్యం కోసం డెస్క్ బెంచీలు అందించిన లయన్స్ క్లబ్ ప్రతినిధులకు గ్రామస్థులు, పాఠశాల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మల్క జానకి, జోన్ చైర్మన్ రేకులపల్లి సుష్మ, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వేల్పుల రమేశ్, కార్యదర్శి బోడకుంట రాంకిషన్, ట్రెజరర్ మీసాల సత్యనారాయణ, సాదుల వెంకటేశ్వర్లు, బెల్లంకొండ జైపాల్ రెడ్డి, నిట్టూరి శ్రీనాథ్ కుమార్, మెతుకు తిరుపతి, మట్ట రాంరెడ్డి, పాంపాటి శ్రీకాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్రెపల్లి గ్రంథాలయానికి 72 పుస్తకాల పంపిణీ

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



స్తుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి లోని గ్రంథాలయానికి 72 పుస్తకాలను జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ గురువారం గ్రంథాలయానికి అందజేశారు. బుధవారం గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ గర్రెపల్లి గ్రంథాలయాన్ని సందర్శించగా గర్రెపెల్లికి చెందిన నిరుద్యో గులు, గ్రూప్స్ కు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు పుస్తకాలు కావాలని చైర్మన్ ను అడగగా వెంటనే స్పందించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జిల్లా గ్రంథాల శాఖ ద్వారా పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా అన్నయ్య గౌడ్ మాట్లా డుతూ యువత నిత్యం గ్రంథాలయాలకు వెళ్లి వివిధ పేపర్లను, పుస్తకాలను, గ్రూప్స్ సంబంధించిన పుస్తకాలను పఠనం చేయాలని , విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచడం జరిగిందని ప్రతి ఒక్కరు పాఠకులు వినియోగించుకోవాలని కోరారు.

## గురుకుల విద్యార్థుల ప్రాణాలతోఆడుకుంటున్న ప్రభుత్వం

**- హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్**

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త:

గురుకుల విద్యార్థుల ప్రాణాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆడుకుంటుందని కరీంనగర్ విభాగ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్ అన్నారు. పెద్దపల్లి ఏబీవీపీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఏ విధంగా ఆడుతుందో ఈ ప్రభుత్వం కూడా వి ఆడుకుంటుందని, కనీస వసతులు లేక విద్యార్థులు అష్ట కష్టాలు పడుతున్నారని అన్నారు. మధ్యాహ్న భోజనం వల్ల ఫుడ్ పాయిజన్ తో ఎంతోమంది విద్యార్థులు అస్వస్థకు గురవుతున్నారని ఒకే సంవత్సరంలో 886 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురయ్యారని ఆరోపించారు. వరుస సంఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రులు అయోమయానికి గురవుతు న్నారని, మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేని భోజనం వడ్డిస్తున్నారని , ఎక్కడైనా సంఘటన జరిగిన అధికారులు అస్సలు స్పందించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బండి రాజశేఖర్, దినేష్, ముమ్మడి అరవింద్, శివకుమార్, మణికంఠ, ఉదయ్ కిరణ్, శివనాథ్ తదితరులు పాల్గొన్నారు



# ఎస్సై, పోలీస్ సిబ్బందిని అభినందించిన సి పి అభిషేక్ మొహంతి

*గంగాధర ప్రభాతవార్త*

కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి గంగాధర ఎస్సై నరేందర్ రెడ్డిని పలువురు పోలీస్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు పది తులాల బంగారాన్ని రికవరీ చేయడంతో వీరిని ఆయన ప్రత్యేకంగా అభి నందించారు వివరాల్లోకి వెళితే గంగాధర మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన హీనా పర్విన్ బుధవారంనాడు తన తల్లితో కలిసి కరీంనగర్ నుండి ఆటో రిక్షా ఎక్కి లక్ష్మీదేవిపల్లికి బయల్దేరారు. వారి ఇల్లు రావడంతో వారు ఆటో దిగి ఇంట్లోకి వెళ్లారు. బాధితురాలైన పర్విన్ కొద్దిసేపటికి తన హ్యాండ్ బ్యాగు తప్పిపోయిందని గుర్తించి హుటాహుటిన గంగాధర పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా వెంటనే స్పదించిన ఎస్సై నరేందర్ రెడ్డి సిబ్బందిని అప్రమత్తం చేశారు.గాలింపు ప్రారంభించారు, సైబర్ ఫోరెన్సిక్ నిపుణులు ,సిబ్బంది సహాయంతో గంటల వ్యవధిలో బాధితురాలు ప్రయాణించిన ఆటో ను పోలీసులు గుర్తించారు. ఆమె బ్యాగును, అందులో ఉన్న10 తులాల బంగారాన్ని పోలీసులు బాధితురాలికి బుధవారంనాడు అందించారు. 10 తులాల బంగారు ఆభరణాలు కలిగిన బ్యాగు అందులో మొబైల్ ఫోన్ ను గుర్తించి బాధితురాలికి అందించుటలో



కృషి చేసిన ఎస్సై నరేందర్ రెడ్డి , హెడ్ కానిస్టేబుల్ రాజయ్య , కృష్ణా రెడ్డి , కానిస్టేబుల్ మాణిక్యరెడ్డి , ప్రదీప్ లను గురువారం కమిషనరేట్ కార్యాలయం లో పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి , రివార్డ్ లతో పాటు ప్రశంసాపత్రాలు అందజేసి వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి సిఐ ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు

# చొప్పదండి వార్త



# సీఎం సారధ్యంలో దేశంలోనే అగ్రగామిగా నిలిచిన తెలంగాణ వరి ఉత్పత్తి

### మల్యాల ఎఎంసి చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్

**మల్యాలప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో మునుపెన్నడూ లేని విధంగా దేశంలోనే వరి పంట దిగుబడిలో అగ్రస్థానం నిలిచిన ఘనత తెలంగాణకు దక్కిందని మల్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు, గురువారం మార్కెట్ యార్డులో ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా రైతు పండుగ నిర్వహించారు, గతంలో ధాన్యం విక్రయానికి ఎన్నో అవస్థలు పడ్డ రైతులు ఈసారి సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు లేకుండా సులభంగా విక్రయాలు జరిగాయని, రైతులకు సన్న రకానికి బోనస్ అందిస్తున్నట్లు, రైతులకు 2 లక్షల రుణమాఫీ కల్పించి భ రోసా కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని పేర్కొన్నారు,కాగా మల్యాల



ఏఎంసీ, ఫ్యాక్స్ ద్వారా ఇప్పటివరకు రైతుల నుండి దొడ్డు రకం 12, 720 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు జరిగాయని, రైతులకు రైతు ప్రభుత్వం గా ప్రజాపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి కి ఈ సందర్భంగా అభినందన తెలిపారు, కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి వరలక్ష్మి, సూపర్వైజర్ శ్రీదేవి, జగదీష్, తక్కలపల్లి విండో చైర్మన్ తొట్ల చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు నాయకులు మ్యా క లక్ష్మణ్, అగంతము వంశీ ,శనిగరపు తిరుపతి, దేవయ్య గౌడ్ తోపాటు రైతుల పాల్గొన్నారు

# హిట్ అండ్ రన్ కేసును చేదించిన మల్యాల ఎస్ఐ ని ప్రశంసించిన ఎస్పీ

*మల్యాల/ప్రభాత వార్త*

కరీంనగర్ జగిత్యాల ప్రధాన మార్గంలోని నూకపెల్లి సమీపంలో ఓ వ్యక్తినీ ఢీ కొట్టి మృతికి కారణ మైన వాహనాన్ని ఛేదించి నందుకు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ ని గురువారం జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ప్రశంసించారు, గత నెలలో మంద మర్రి కి చెందిన వ్యక్తి నూక పల్లి రోడ్డు వద్ద నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతోఅక్కడికక్కడే



మృతిచెందగా, ఈ మేరకు మల్యాల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది, కాగా , ఢీ కొట్టిపరారైన వాహనంపై మల్యాల ఎస్సై నరేష్ కుమార్ సదరు వాహనంపై తీవ్రంగా అన్వేషించి చివరికి జగిత్యాల చెందిన ఓ కారు ఢీ కొట్టి పరారై న వైనాన్ని ఎస్సై తనదైన శైలిలో పూర్తి నైపుణ్యతతో అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి హిట్ అండ్ రన్ కేసును కొలిక్కి తెచ్చినందుకుగాను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఈ మేరకు తన కార్యాలయంలో ఎస్సై నరేష్ కుమార్ కి ప్రశంస పత్ర ్న అందజేశారు

# పాఠశాలలోమధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన తహసిల్దార్

*మల్యాల/ప్రభాతవార్త*



జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం మల్యాల తహసీల్దార్ మునిందర్ మండలంలోని నూకపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరును తనిఖీ చేశారు, ఈ సందర్భంగా మిడ్ డే మీల్స్ సక్రమంగా నిర్వహించాలని, పరిశుభ్రత పాటించాలని, నాణ్యమైన సరుకులతో వంటలు చేయాలని నిర్వాహకులకు సూచించారు, అంతేకాకుండా విద్యార్థులకు భోజనం అందించక ముందు పాఠశాల ఉపాధ్యాయులు వాటిని పరీక్షించి విద్యార్థులకు అందించాలన్నారు, అనంతరం తహసిల్దార్ పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేశారు, కార్యక్రమంలో మండల విద్యా వార్ తిరుపతి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# సామాజిక తనిఖీ పై అవగాహన

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో జమ్మికుంట మండలంలో 01.04.2023 నుండి 31.03.2024 వ తేది వరకు జరిగిన పనుల పై 15వ విడత సామాజిక తనిఖీ చేపట్టుటకు గురువారం జమ్మికుంట మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సామాజిక తనిఖీ ఏ విధంగా చేయాలో తనిఖీ బృందానికి అధికారులు వివరించారు. జరిగిన పనుల యొక్క రికార్డులు తనిఖీ బృందంకు అప్పగించారు. ఈ సమావేశంలో ఎంపిడివో కె. భీమేష్, ఇంచార్జీ ఏపివో లక్ష్మణ్, ఎస్ఆర్పి సుశీల, పంచాయతీ కార్యదర్శులు, టిఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# మట్టి నమూనాల సేకరణకు రైతులు సహకరించాలి

*మల్యాల/ప్రభాతవార్త*



రైతులు తమ వ్యవసాయ భూములలో మట్టి నమూనాల సేకరణకు సహకరించాలని మల్యాల మండలం వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ కోరారు, గురువారం మల్యాల మండలంలోని ఓబులాపూర్ ఆరోగ్యం పత్రం పథకం కింద మట్టి నమూనాల సేకరణ గ్రామ రైతులతో కలిసి నిర్వహించారు, అనంతరం మాట్లాడుతూ ఈ పథకం కింద వచ్చే యాసంగి పంటకు గాను మండలంలోని ఓగులాపూర్ నూకపల్లి రామన్నపేట సర్వపూర్ , రాజారం, మ్యా దం పల్లి, గ్రామాలు ఎంపిక చేయడం జరిగిందని, ప్రతి ఐదు ఎకరాలకు ఒక మట్టి నమూనా తీసుకోవడం జరుగుతుందని ఈ మట్టినమానను ఎం ఎస్ ఎల్ టి ఎల్ హైదరాబాద్ ల్యాబ్ కు పంపడం జరుగుతుందని, గ్రామాలకు వచ్చే వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు రైతులు సహకరించి తమ పొలాలలో మట్టి నమూనాలను సేకరణకు సహకరించాలని ఆయన కోరారు, కార్యక్రమంలో ఏఈవోలు కారుణ్య కుమార్ తో పాటు రైతులు పాల్గొన్నారు

# రైతు పండగ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

### -- మార్కెట్ కమిటి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్



**బోయినిపల్లి, ప్రభాత వార్త:** కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన 2 లక్షల రుణమాఫీ చేసిన సందర్భంగా రైతుల పండుగను మన పండుగ తెలంగాణ రాష్ట్ర పండుగగా బోయినిపల్లి మండలంలో ప్రతి గ్రామంలో రైతులు ఘనంగా నిర్వహించుకోవాలని మార్కెట్ కమిటి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ పేర్కొన్నారు. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల వరకు ఉచితంగా వైద్యం కల్పించడం జరుగుతుందని, అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మహాలక్ష్మి పథకం 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్ ఇవ్వడం, నిరుద్యోగులకు 55వేల ఉద్యోగాలు ఇవ్వడం, గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే ఇవ్వడం జరిగిందని, ఈనెల 30వ తారీఖున మహబూబ్ నగర్ లో జరిగే రైతుల పండుగ భారీ బహిరంగ సభకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా బోయిని ఎల్లేష్ యాదవ్ కోరారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్లు ఎండి. బాబు, మెరుపుల మహేష్, గంగిపల్లి లచ్చయ్య లు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:** జ్యోతిరావు ఫూలే వర్ధంతి సందర్భంగా కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, కార్పొరేటర్ తోట వెంకన్న, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రజిత లహరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాంపల్లి ప్రభాకర్ ప్రజాపతి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.... జ్యోతిబాపూలే మహిళలు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానుభావుడు అని ప్రశంసించారు. అతను మహిళలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడు. అతను బాలికల కోసం మొదటి పాఠశాలను 1848 లో పూణెలో ప్రారంభించాడని తెలిపారు.



# శ్రమదోపిడీకి గురవుతున్న బీడీ కార్మికులు

కొనరావుపేట, ప్రభాతవార్త.



యాజమాన్యాలు అనేక సంవత్సరాలుగా బీడీ కార్మికులను శ్రమదోపిడీకి గురి చేస్తున్నాయని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి అన్నారు. కొనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో బీడీ కార్మికుల సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆకు, తంబాకు పేరిట దోపిడీ చేస్తూ తూకంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా యాజమాన్యాలు కార్మికులను ఇబ్బందులు పెడుతూ శ్రమను దోచుకుంటున్నాయని అన్నారు. అర్హులైన వారికి పెన్షన్ ఇవ్వడంలో గత ప్రభుత్వం చేసిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయవద్దని, గతంలో కరీంనగర్ ఎంపీగా ఉన్న ప్రభుత్వ మంత్రి పొన్నం ప్రభాకర్ బీడీ కార్మికుల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయడం జరిగిందని, కానీ కార్మికులకు పూర్తి స్థాయిలో అందుబాటులో లేదని, దాన్ని కార్మికులకు అందుబాటులోకి వచ్చే విధంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎల్.జ్యోతి, లావణ్య, వి.తార, లావణ్య, పద్మ, గంగవ్వ, లచ్చవ్వ తదితరులున్నారు.

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై ప్రభుత్వం మౌనం వీడాలి

చందుర్తి, నవంబర్ 28 ప్రభాతవార్త:

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మౌనం వీడాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి అన్నారు. చందుర్తి మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణని వెంటనే అమలు చేయాలన్నారు. ఎస్సీ వర్గీకరణను దేశంలోనే మొట్ట మొదటిగా తెలంగాణలో అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన రేవంత్ రెడ్డి వర్గీకరణ ఆలస్యం ఎందుకు చేస్తున్నాడో ఈ రోజు మాదిగ జాతికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ త్వరగా అమలు చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ యుద్ధానికి సిద్ధం కావాలన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ చందుర్తి మండల కమిటీ అధ్యక్షులుగా తర్రె శంకరయ్య మాదిగ, ఉపాధ్యక్షులుగా కుంటాల అంజ య్య మాదిగ, ముదిగం పల్లి బాబు మాదిగ, అవునూర్ రాజు మాదిగ, ప్రధాన కార్యదర్శి లింగంపల్లి బాబు మాదిగ, కార్యదర్శిగా లింగంపల్లి శంకరయ్య మాదిగ, లింగాల రాజు మాదిగ, మల్యాల శ్రీనివాస్ మాదిగ, సంయుక్త కార్యదర్శి గస్కంటి శంకరయ్య



మాదిగ, గద్దరాశి దేవయ్య మాదిగ, కట్కూరి స్వామి మాదిగ, ప్రచార కార్యదర్శిగా కుమ్మరి లక్ష్మణ్ మాదిగ, లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు, అవునూర్ ప్రభాకర్ మాదిగ, గుండా థామస్ మాదిగ, ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ, దుమ్మ ఆనందం మాదిగ, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# మినిమం టైం స్కేల్ మంజూరు చేయాలి

**- టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు**

కొనరావుపేట, ప్రభాతవార్త.

కెజిబివి, యుఆర్ఎస్, సమగ్ర శిక్షలో పని చేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌కు మినిమం టైం స్కేల్ మంజూరు చేయాలని టిఎస్‌యుటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని కెజిబివిలో గురువారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కెజిబివి సిబ్బందికి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, నైట్ వాచ్‌మెన్, కేర్ టేకర్‌లను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కెజిబివి సిబ్బందిని బోధనేతర పనులకు వినియోగించరాదని, కెజిబివి మహిళా ఉపాధ్యాయినీలకు చైల్డ్ కేర్ లీవ్‌లు మంజూరు చేయాలని ఆయన అన్నారు. డిమాండ్లు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని రాష్ట్ర స్థాయిలో ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో టిఎస్‌యుటిఎఫ్ మండల అధ్యక్షుడు మ్యాక వెంకటేశం, కెజిబివి స్పెషల్ ఆఫీసర్ ఇందిర, కెజిబివి సిబ్బంది ఉన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగిమండలం మానాల గ్రామానికి చెందిన చందా వంశీ, రుద్రంగి మండల కేంద్రానికి చెందిన సామ నారాయణ రెడ్డి, జోగినపల్లి సత్తవ్వ, ఒద్యారపు మోహన్, మోతె వెంకటి, బొండ్ల రాయనర్సయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులను గురువారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, డైరెక్టర్ అల్లూరి సంతోష్ రెడ్డి, డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, తర్రె లింగం మండల ఉపాధ్యక్షుడు తర్రె మనోహర్, బిసి మండల అధ్యక్షుడు గండి నారాయణ, గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ కొమురే శంకర్, ఎర్రం నరసయ్య, పిడుగు లచ్చిరెడ్డి, కేసిరెడ్డి నర్సారెడ్డి, మాడిశెట్టి అభిలాష్, పల్లి గంగాధర్, పూదరి మహిపాల్ రెడ్డి, అల్లూరి లచ్చిరెడ్డి, చెలకల గంగాధర్, దయ్యాల శ్రీనివాస్, గుగ్గిళ్ళ వెంకటేష్, గంధం మనోజ్, సూర యాదయ్య, స్వర్గం పరంధాములు, దువ్వాక గంగాధర్, అక్కినపల్లి శ్రీనివాస్, దాసరి గంగరాజం, గుంజ నవీన్, దేవల దిలీప్, సన్నీ, మహిళా సమాఖ్య సంఘ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు



# కళాకారుల ప్రజాపాలన కళా యాత్ర

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండల కేంద్రంతో పాటు, బడి తండా, మానాల గ్రామాల్లో జరిగింది, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాల లో భాగంగా



మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, యువతకు 56 వేల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కె దక్కుతుంది. గృహజ్యోతి కింద పేదలకు 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకు సిలిండర్, ఆరోగ్య శ్రీ కార్డ్ 5లక్షల నుండి 10లక్షల రూపాయలవరకు పెంచడం జరిగింది, రైతులకు ఏకకాలంలో 2లక్షల రుణ మాఫీ చేసిన ముఖ్యమంత్రి, స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగింది, మహిళా శక్తి క్యాంటీన్ ల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని వారికి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది, నైపుణ్యత ఉన్న యువత అన్ని రంగాల్లో రాణించాలని స్కిల్ యూనివర్సిటీ తో పాటు ఆటల్లో రాణించాలని స్పోర్ట్స్ యూనివర్సిటీని రాష్ట్రము లో ప్రారంభం చేయడం జరిగింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్ జలపతి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జక్కు వంశీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దాల భూమయ్య, జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం టీం లీడర్ ఎదమల శ్రీధర్ రెడ్డి, కళాకారులు పొత్తూరి రాజు, శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, గడ్డం దేవయ్య, వంతడుపుల గణేష్, గుగ్గిళ్ల వరుశరాములు, పూడూరు సంజీవ్, అంత దుపుల యూన్సీ, అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష, ఆయా గ్రామాల ప్రజలు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపిల్ల పెండ్లికి చేయూత

గంభీరావుపేట ప్రభాతవార్త:

పేదింటి ఆడపిల్ల పెండ్లికి రాష్ట్ర పద్మశాలి సంఘం జాయింట్ సెక్రెటరీ యెల్లె బాలకృష్ణ గురువారము రూ. 5016 ఆర్థిక సహాయం అందచేశారు. గంభీరావుపేట మండల పరిధిలోని నాగంపేట గ్రామానికి చెందిన సామలేటి రాజేందర్ రూపల కుమార్తె ఉషారాణి నిశ్చితార్థ వేడుకలు జరుగగా తన వంతు సహాయంగా బాలకృష్ణ నగదును వారికి అందించారు. మండల పద్మశాలి అధ్యక్షుడు మేర్గు నాగభూషణం, మాజీ అధ్యక్షుడు యెల్లె బాబురావు, గంభీరావుపేట పద్మశాలి సంఘం అధ్యక్షుడు యెల్లె దేవేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీగాధ గణేష్, పద్మశాలి సంఘ నాయకులు మేర్గు రమేష్, యెల్లె గంగారాం,, సంబారి లక్ష్మి నారాయణ, యెల్లె దేవేందర్, మారెల్లి శ్రీనివాస్, దేవసాని దేవయ్య, ఇప్పకాయల దేవయ్య లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## బాధిత కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సహాయం

**-ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కు అందజేత**

చందుర్తి నవంబర్ 28 ప్రభాతవార్త:



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన పసుల రవి అనే యువకుడు గతంలో విద్యుత్ ప్రమాదంలో మృతి చెందగా బాధిత కుటుంబానికి వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సెస్ సంస్థ నుండి మంజూరైన ఐదు లక్షల చెక్కును గురువారం బాధితుని తల్లి వెంకవ్వ కు అందజేశారు, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు బాధిత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి జరిగిన నష్టాన్ని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు దృష్టికి తీసుకువెళ్లగా సెస్ సంస్థ నుండి ఆర్థిక సహాయం మంజూరు అయింది, ఇట్టి చెక్కును ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెంకవ్వ కు పంపిణీ చేశారు, ఆర్థిక సహాయం మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు, సెస్ చైర్మన్ చి క్కల రామారావుకు చందుర్తి సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి నాగం కుమార్, మాజీ సర్పంచి ఎనగంటి శంకర్ నాయకులు లండే తిరుపతి, పసుల ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## భోజన విరామ సమయంలో ఉపాధ్యాయుల నిరసన

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు గురువారం భోజన విరామ సమయంలో ప్లేకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. 010 పద్దు ద్వారా ప్రతి నెల ఒకటవ తేదీన వేతనం చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. ఈ నిరసనలో ప్రిన్సిపల్ శివ కుమార్, అధ్యాపకులు మల్లేశం, గంగ నర్సయ్య, శరత్ బాబు, కవిత, హరిత, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, సురేష్, నర్సయ్య ఉన్నారు.

## రైతు ప్రదర్శనను విజయవంతం చేయండి

**-మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



ఈనెల 28, 29,30లలో చలో మహబూబ్ నగర్ కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు అన్నారు. మార్కెట్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రైతుల పండుగ మన పండగ తెలంగాణ పండుగలో భాగంగా రాష్ట్రం ధాన్యం ఉత్పత్తి దేశంలో అగ్రగామిగా ఉన్నందున, రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయడంతో రైతులు ఆనందంగా ఉన్నారని, రైతన్నల కుటుంబాలలో చిరునవ్వులు వెల్లువిరుస్తున్నాయని అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారని రైతులు పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు. రైతులు పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ప్రత్యేక కార్యదర్శి నారా మనోహర్ ఉన్నారు.

# మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే

## మంథనిలో ఘనంగా పూలే వర్ధంతి వేడుకలు

మంథనిరూరల్ ప్రభాతవార్త:



అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ అన్నారు. గురువారం మంథనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించినారు. ఈ సందర్భంగా మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ మాట్లాడుతూ, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు పొందడానికి సత్య శోధక్ సమాజ్ ను ఏర్పాటు చేసి అన్ని మతాలు, కులాల ప్రజలను చేర్చుకొని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డారని అన్నారు. జ్యోతిరావు పూలే, సావిత్రి భాయి పూలే భారతదేశంలో బాలికల కోసం పూణేలో 1848లో ఒక పాఠశాలను ప్రారంభించారని అన్నారు. అంతేగాకుండా విద్య యొక్క విశ్వీకరణను సమర్ధించిన మొదటి సంస్కర్త కూడా పూలే అని అన్నారు. జ్యోతిరావు పూలేకు చిన్నప్పటి నుంచి శివాజి అంటే అభిమానం ఎక్కువని శివాజి, జార్జ్ వాషింగ్టన్ జీవిత చరిత్రలు ప్రభావితం చేయడం వల్ల దేశభక్తి, నాయకత్వ గుణాలు అలవాటయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుడుదుల వెంకన్న, జనగామ నర్సింగరావు, అజీంఖాన్, గొటికారి కిషన్, బూడిద శంకర్, మంథని సత్యనారాయణ, అక్కపాక సదయ్య, ఉడుత పర్వతాల్ యాదవ్, దొరగొర్ల శ్రీనివాస్, అయిలి శ్రీనివాస్, కాసిపేట సాంబయ్య, మంథని శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్, జనగామ సదువలి, కావేటి సమ్మయ్య, మాసిరెడ్డి రాజిరెడ్డి, అక్కపాక సంపత్, తదితరులు పాల్గొన్నారు.




# మహిళా ఉద్యోగులకు కౌన్సిలింగ్

రామగిరి ప్రభాతవార్త:



సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లుగా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులు గనులు, విభాగాలలో వారికోసం గుర్తించబడిన హోదాలలో పనిచేస్తూ, పదోన్నతులు పొందేందుకు ఉన్నటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రామగుండం3 ఏరియా ఎస్వోటు జియం గుంజపడుగు రఘుపతి అన్నారు. రామగుండం3 ఏరియాలోని ఓసిపి2 ఉపరితల గనిలో బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లుగా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు గురువారం నాడు సంబంధిత కమిటీ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. వారికి సర్ఫేస్ లో పని చేసేందుకు వీలుగా ఉన్నటువంటి 16 రకాల పోస్టుల గురించి క్షుణ్ణంగా తెలియజేసి, ఆ హోదాలలో ఉండే పని విధానాన్ని కూడా వివరించారు. ఈ కౌన్సిలింగ్ కు మొత్తం 10 మంది మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్ ఉద్యోగులు హాజరయ్యారు. దీని ఆధారంగా మహిళా ఉద్యోగులు ఎంచుకున్న పోస్టులకు సంబంధించిన శిక్షణను అందించి, విధులకు పంపించడం జరుగుతుందని అన్నారు. కావున మహిళా ఉద్యోగులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక ప్రయోజనంతో పాటు, భవిష్యత్తులో పదోన్నతులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్. వెంకటరమణ, ఐఈ డిజియం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృపానంద్ భాస్కర్, సంక్షేమాధికారి బి.మురళి తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి,మత్తు పదార్థాల వినియోగం వల్ల నష్టాలపై సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**-మంథని సీఐ బి. రాజు**

మంథనిరూరల్ ప్రభాతవార్త:

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ పెద్దపల్లి డిసిపి డాక్టర్ చేతన, గోదావరి ఖని ఏసిపి ఎం రమేష్, ఆదేశాల మేరకు మంథని సీఐ బి రాజు ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మంథని లో విద్యార్థులకు గంజాయి, మత్తుపదార్థాల వినియోగం వలన కలుగు నష్టాలపై, సైబర్ క్రైమ్ వలన జరుగు నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంథని సీఐ మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీ కాలంలో సెల్ ఫోన్ వినియోగం పెరిగిపోయిందని అన్నారు. ప్రతినిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నామని ప్రతిదీ కూడా సెల్ ఫోన్ తోనే లింక్ ఉండడంతో సెల్ ఫోన్ నెంబర్ కూడా బ్యాంక్ అకౌంట్, పాన్ కార్ట్, ఆధార్ కార్డు, పెన్షన్, పౌరసరఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా సెల్ ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందని అన్నారు. దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి అదేవిదంగా కొత్తగా పెళ్లి కార్డ్స్ ఏపీకే ఫైల్స్, డిజిటల్ అరెస్ట్ అని సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు సీఐ తెలిపారు. ఇటీవల కాలంలో మహిళలు పిల్లలను టార్గెట్ చేసుకొని సైబర్ నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. యువత ఇంటర్నెట్ పరిమితికి మించి వాడకూడదని, సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ ఏటీఎం, పిన్ నెంబర్ , సీవీవీ, బ్యాంకు ఖాతా తదితర వివరాలు కోరితే ఇవ్వరాదన్నారు. ఎవరైనా మీకు లాటరీ తగిలింది, కొంత డబ్బును సూచించిన బ్యాంకు ఖాతాలో జమచేయాలని ఫోన్ కాల్ వచ్చినా, ఏ విధంగా అయినా మీరు మీ బ్యాంకు ఖాతా నుండి డబ్బును కోల్పోతే వెంటనే సమీప పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎలాంటి ఆపద సమయంలో సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి లేదా 100 లకు ఫోన్ చేసి పోలీసుల సేవలు పొందాలని సిఐ గారు తెలిపారు. కొంతమంది తాత్కాలిక ఆనందం కోసం చేడు



అలవాటు లకు బానిసలుగా మారి భవిష్యత్తు నాశనం చేసుకోవడం జరుగుతుంది. విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ తో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో జీవించాలి అని తల్లితండ్రుల ఆశలు నెరవేర్చలని అధ్యాపకులకు, కళాశాలకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల, ర్యాగింగ్, సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలు డ్రగ్స్ వంటి తదితర అంశాల పై యువత, విద్యార్థునులకు పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని ఎస్సై సత్యనారాయణ కళాశాల అధ్యాపక సిబ్బంది, మంథని పోలీస్ స్టేషన్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సెంటర్‌ను తనిఖీ చేసిన ఎంపిడిఓ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని పారుపల్లి పంచాయతీ పరిధి శాలగుండ్లపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలను గురువారం ఎంపిడిఓ సురేష్ సందర్శించి, తనిఖీ చేశారు. అంగన్‌వాడీలో విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలను సంఖ్యను అడిగి తెలుసుకొని, ఇంకా పెంచాలని సూచించారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే కాకుండా బడీడు పిల్లలను బడిలో చేర్పించే విధంగా తల్లిదండ్రులకు సూచించాలని తెలిపారు.

# మంథనిలో ఈవ్ టీజర్ల బెడద

**-ఇబ్బందులు పడుతున్న విద్యార్థినులు**

మంథనిప్రభాతవార్త:

నియోజకర్గ కేంద్రమైన మంథని లో ఈవ్ టీజింగ్ పాల్పడుతున్న యువత ఆగడాలు రోజూ రోజుకీ శ్రుతి మించుతున్నాయ్. మంథని పట్టణానికి నిత్యం వందల సంఖ్యలో విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. పట్టణంలో సుమారు పదికి పైగా పాఠశాలలు, రెండు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వీరిలో సగానికి పైగా అమ్మాయిలు విద్యనభ్యసిస్తున్నారు. స్థానిక బస్టాప్ లో మొదలైన ఈ ఆకతాయిల వేధింపులు విద్య సంస్థల వద్దకు వెళ్ళే దాకా కొనసాగుతున్నాయని బాధితులు వాపోతున్నారు. పట్టణంలోనీ పలు వీధుల్లో సైతం వేధింపులు కొనసాగుతుండటంతో ఒంటరిగా వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఉదయం విద్యాసంస్థలు మొదలయ్యే సమయంలో ద్విచ్రవాహనంపై ముగ్గురు చొప్పున ఆకతాయిలు తిరుగుతూ ఈలలు, కేరింతలతో విద్యార్థినులను కామెంట్లు చేస్తున్నారు. మళ్ళీ అదే బ్యాచ్ సాయంకాలం నాలుగు, ఐదు గంటల మధ్య అదే విధంగా ప్రవర్తిస్తున్న తీరు పట్ల విద్యార్థినులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈవ్ టీజింగ్ పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అలాంటి వారి వివరాలూ తెలపాలని పాఠశాలలు, కళాశాలల్లో అవగహన కార్యక్రమాలు చెప్పట్టే పోలీసులు ఒక్క ఆకతాయినీ పట్టుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. తమకు అవగహన కల్పిస్తే ఏం లాభం లేదని, తమ వెంట పడి వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థినులు కోరుతున్నారు. గతంలో కొన్ని సార్లు పోలీసులు విద్యా సంస్థల వద్ద నిఘా పెట్టినప్పటికీ అదీ



కంటి తుడుపు చర్యలుగా మిగిలాయి. పోలీసులు యూనిఫాం లో కనపడగానే ఆకతాయిలు తమ రూట్ లను మార్పు చేసుకుని అదనుగా ఉన్న సమయంలో మళ్లీ అదే విధంగా రెచ్చిపోతున్నారు. రేపు ఏదైనా జరగరాని సంఘటన చోటు చేసుకుంటే ఎలా అనే ఆందోళన తల్లిదండ్రుల్లో నెలకొంది. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగక ముందే పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థినులు కోరుతున్నారు.

# పదవీ విరమణ ఉద్యోగ జీవితానికి మజిలీ

రాయికల్ ప్రభాతవార్త నవంబర్ 28:

రాయికల్ మండలంలోని కుమ్మరి పల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సింగని రాందాస్ గారి ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ ఉద్యోగి జీవితంలో పదవీవిరమణ అనేది ఒక మజిలీ అని, నాలుగు దశాబ్దాల ఉద్యోగ జీవితాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని అందరి మన్ననలు పొందటం అదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సారార్ కళాశాల ఉపన్యాసకులు డాక్టర్ పడాల తిరుపతి, పీఆర్ టీయూ జిల్లా అధ్యక్షులు బోయినపెల్లి ఆనందరావు, ప్రధాన కార్యదర్శి అమర్ నాథ్ రెడ్డి, పోపా మండల అధ్యక్షులు ఎలిగేటి రాజ కిషోర్, గుట్ట సత్యనారాయణ, కుంబాల శ్రీనివాస్ రెడ్డి, కన్నవేణి మల్లారెడ్డి, రాపర్తి నర్సయ్య, అంతడుపుల గంగారాజం, దొంతి సతీష్, లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ దొంతి నాగరాజు, మాజీ సర్పంచ్ స్వప్న, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ బొప్పారపు మానస, ఉపాధ్యాయులు బెజ్జంకి హరిక్రిష్ణ, కడకుంట్ల అభయ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- డిఆర్‌డిఓ రవీందర్**

ముత్తారం, ప్రభాతవార్త.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేకాధికారి, డిఆర్‌డిఓ రవీందర్ సూచించారు. గురువారం ముత్తారం మండలం దరియాపూర్ గ్రామంలోని మోడల్ స్కూల్‌లో ఆయన ఆకస్మిక తనిఖీలు చేశారు. మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని, విద్యా బోధన, తదితర అంశాలను డిఆర్‌డిఓ పరిశీలించారు. పాఠశాలలోని వంట గదిని పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న కూరగాయలు, సరుకులను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన పదార్థాలు మాత్రమే వినియోగించి, మంచి భోజనాన్ని అందించాలని, నిల్వ చేసిన భోజనాన్ని పిల్లలకు ఇవ్వవద్దని సూచించారు. భోజనం ఎలా ఉంటుందని, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందిస్తున్నారా... లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, పంచాయతీ కార్యదర్శి తదితరులున్నారు.



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్**

గొల్లపల్లి ప్రభాతవార్త :



రైతు సంక్షేమ మే ప్రభుత్వ ధ్యేయమని రైతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు .రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన రైతు లందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేసిందని మిగిలిన రైతులకు త్వరలో పూర్తిస్థాయి రుణమాఫీ జరుగుతుందన్నారు. సన్న రకాల వడ్లకు 500 బోనస్ కల్పిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని అన్నారు.గత సంవత్సరం లో 2100 క్వింటాళ్ల దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేయగా ప్రస్తుతం 7200 కింటాల్లు, సన్న రకాలు 350 క్వింటాళ్ళు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 28, 29, 30వ తేదీలలో రైతు పండు గలు జరుపుకొవటం జరుగుతుందనీ 30వ తేదీన మహబూబ్ నగర్ జిల్లాలో జరుగు రైతు సదస్సులో అధిక సంఖ్యలో రైతులు పాల్గొని రైతు సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, కార్యదర్శి ఎండి ఫాయిజుద్దీన్, డైరెక్టర్లు కట్ట లక్ష్మణరావు, చాడ సత్తన్న, కొక్కుల జలంధర్, నాయకులు కచ్చు మల్లయ్య,కార్యాలయ సిబ్బంది సురేందర్, చందు,రైతులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ

పెగడపల్లి, ప్రభాత వార్త :



మండల కేంద్రంలోని వివిధ గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలను మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ గురువారం పరామర్శించారు. నామాపూర్ మాజీ సర్పంచ్ ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి తండ్రి మల్లారెడ్డి, నామాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కట్కం దేవయ్య భార్య వెంకటవ్వ,పొన్నం చంద్రయ్య, చెల్లోది సత్యం చారిలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్, తెలంగాణ మాజీ పౌర శాఖల సంస్థ చైర్మన్ రవీందర్ సింగ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, నాయకులు కాసెట్టి సత్తయ్య, వెల్మ సత్యనారాయణ రెడ్డి, బాలసాని శ్రీనివాస్ గౌడ్, సాయిని రవి, ఉప్పులంచ లక్ష్మణ్, రంగు శ్రీనివాస్ గౌడ్, మడిగల తిరుపతి, నగవత్ తిరుపతి నాయక్, పెద్ది సంతోష్, రాజశేఖర్ గౌడ్ , సత్తయ్య తదితరులు ఉన్నారు.

## ఆదర్శ పాఠశాల అధ్యాపకుడి ఔదార్యం

**-25 వేల విలువగల టై,బెల్ట్, ఐ డి కార్డు వితరణ**

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మోడల్ స్కూల్లో ఆరవ తరగతి నుండి పదవతరగతి వరకు విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు టై, బెల్ట్, ఐడి కార్డులు అందించిన అధ్యాపకులు సతీష్ కుమార్.ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా మోడల్ స్కూల్ కు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయ బృందం. ప్రధానోపాధ్యాయులు సుంకర రవి ప్రోత్సాహంతో అధ్యాపకులు సతీష్ కుమార్ విద్యార్థిని ,విద్యార్థులకు 25 వేల రూపాయలు విలువ గల టై, బెల్టు, ఐడి కార్డులను ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా సతీష్ కుమార్ ను ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు ఇలాంటి సహాయం చేయడం అభినందనీయమని ప్రిన్సిపల్ అన్నారు రాబోయే రోజుల్లో పాఠశాలలో ఉన్న సమస్యలపై దృష్టి సారించి దాతల సహకారంతో విద్యార్థిని, విద్యార్థులకు సౌకర్యాలు అందించి విద్య పరంగా ముందంజలో ఉంచుతామని అన్నారు దాతలు ముందుకు వచ్చి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

## ధర్మపురిలో వైభవంగా గోదావరి హారతి

ధర్మపురి ప్రభాతవార్త:



కార్తీకమాసం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గురువారం గోదావరి హారతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.సాయంత్రం వేళలో దేవస్థానం అధికారులు ,అర్చకులు, భక్తులు మంగళ వాయిద్యాలతో, హరినామ సంకీర్తనలతో గోదా వరి నది వద్దకు వెళ్లారు. అనంతరం అర్చకులు, వేదపండితులు గోదావరి మాతకు పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు గోదావరి నదిలో దీపాలను వదిలారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న స్నేహితునికి ఆర్థిక సహాయం అందించిన పదవ తరగతి స్నేహితులు.గొల్లపల్లి మండలం లోని గోవిందపల్లి గ్రామానికి చెందిన సైన్ల దామోదర్ గ్రామపంచాయతీ కారోబార్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల శుభకార్యానికి వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతుండగా ఆర్థిక పరిస్థితిని గమనించిన 1993 94వ పదవ తరగతి బ్యాచ్కు చెందిన తోటి స్నేహితులు 90 వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి రోజుల్లో కుటుంబాలు అనారోగ్యాల బారిన పడి ఆసుపత్రి ఖర్చుల వల్ల ఆర్థిక నష్టాల బారిన పడుతున్నారని ప్రతి ఒక్కరు తమకు తోచిన విధంగా సహకారం అందించి ఆర్థిక నష్టాల బారిన పడకుండా చేయూతనందించాలన్నారు ఈ కార్యక్రమంలో తుమ్మనపల్లి వెంకటస్వామి, తోకల శ్రీనివాస్ ,లక్ష్మీరాజ్యం టీచర్, మండల జగన్, అమిరి శెట్టి మధు,ఎలుక రాజమల్లు నందిరెడ్డి,రవి,సత్యనారాయణ, రాజయ్య,సత్యం తదితరులు పాల్గొన్నారు

## ముగ్గురు వ్యక్తులపై చీటింగ్ కేసు నమోదు

**-ఎస్ఐ ఉమాసాగర్**

ఎండపల్లి ప్రభాత వార్త

జగిత్యాల జిల్లా మండలం పడకల్ గ్రామానికి చెందిన గాదే లక్ష్మణ్ ను ఆకుల రాజేశ్వరరావు, పొలాడి రామచందర్ రావు , పొలాడి రత్న షీల ముగ్గురిపై మోసం కేసు నమోదు చేసినట్లు వెల్గటూరు రక్షక భట అధికారి పోలీస్ అధికారిగా అంతర్జాల సమూహ వేదికగా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్తే 2015 వ సంవత్సరంలో గాదె లక్ష్మణ్ పేరున రెండు ఎకరాల భూమిని పట్టా చేయిస్తామని అతనికి వరుస ఐన రాజేశ్వర రావు రూపాయలు 8 లక్షలు ఎనిమిది లక్షలు తీసుకొని తర్వాత ఇద్దరు నిందితులతో కుమ్మక్కై అట్టి భూమిని వేరే వ్యక్తులకు పట్టా చేయించి ఫిర్యాదుదారునికి ఇచ్చిన భయాన డబ్బులు ఇవ్వకపోగా తిరిగి పట్టా చేయకుండా మోసం చేసినందుకు గాను ముగ్గురు నిందితుల పై చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్గటూరు ఎస్సై రాపల్లి ఉమా సాగర్ తెలిపారు.

## అయ్యప్ప మెట్ల పూజలో పూజలో పాల్గొన్న ఉష

పెద్దపల్లి రూరల్ ప్రభాతవార్త:



పెద్దపల్లి మండలంలోని రాంపల్లి గ్రామంలో కన్నెం శ్రావణ్ కుమార్ స్వగృహంలో గురువారం అయ్యప్ప స్వామి పడి పూజ నిర్వహించారు. పూజలో పెద్దపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దయతో నియోజకవర్గ ప్రజలందరూ చల్లగా ఉండాలని అందరూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు, మహిళలు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## రిఫైల్ షూటింగ్ ఎంపిక పోటీలను ప్రారంభించిన సిఐ

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త:



స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన రైఫిల్ షూటింగ్ పోటీలను పట్టణంలోని స్థా నిక బాలుర ఉన్నత పాఠశాలలో పెద పల్లి సిఐ ప్రవీణ్ కుమార్ ప్రారం భించారు. అండర్ 14 అండర్ 17 బాల బాలికలకు పోటీలు జరుగు తాయని, పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, ఈ నెల 30 న హైదరా బాదులోని సెంట్రల్ యూనివర్సిటీ గన్ ఫ్లోర్ గ్లోరీ మైదానంలో పోటీలు జరగనున్నాయని అన్నారు.కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం సురేంద్ర ప్రసాద్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రంలో మధ్యాహ్న భోజనాన్ని జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత గురువారం తనిఖీ చేశారు . ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ లత మధ్యాహ్న భోజనం స్టాక్ రిజిస్టరు, బియ్యం నిల్వలను కిచెన్ రూమ్, డైనింగ్ హాల్ ,వంట పాత్రలను , వాషింగ్ ఏరియాను తనిఖీ చేశారు రోజు మెనూ ప్రకారం వంట చేస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి తహసిల్దార్ రవీందర్ మధ్యాహ్న భోజనం చేశారు .ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్, నయా తహసిల్దార్ రాజశేఖర్, ఆర్ ఐ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ మంత్రి

ఎండపల్లి ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని రాజారంపల్లి లో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఎంపీటీసీ గాజుల మల్లేశం, మరమరాలు చిరంజీవి లిగిరా, శ్రీనిధి, కేశఖండన కార్యక్రమానికి విచ్చేసిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, వారి కుటుంబంతో కలిసి చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది. కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ ఎండపల్లి మండల అధ్యక్షుడు సింహాచలం జగన్, రామచంద్ర గౌడ్, పడిదం నారాయణ, పడిదం వెంకటేష్, చింతల తిరుపతి, వ్యాన రాయమల్లు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన నాణ్యత పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో చిన్న సంఘటన జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యత అంశంపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రభుత్వ పాఠశాలల హెడ్ మాస్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మధ్యాహ్న భోజన విషయంలో రాష్ట్రంలో ఇటీవల జరుగుతున్న సంఘటన పట్ల ప్రభుత్వం తీవ్రంగా స్పందించిందని, పిల్లలకు అందించే ఆహారం నాణ్యత అంశంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ ఉండదని స్పష్టం చేసిందని అన్నారు. పాఠశాలలో వచ్చే తాగునీటి సరఫరాలో సైతం నాణ్యతను పరీక్షించాలని, నల్గొండలో నీటి ట్యాంక్‌లో మరణించిన కోతి పడిందని, అటువంటి సంఘటనలు ఎక్కడ మన దగ్గర రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులను భాగస్వామ్యం చేస్తూ మధ్యాహ్న భోజన నాణ్యత పెంచాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలు భోజనం చేసే ముందుకు తప్పనిసరిగా హ్యాండ్ వాష్ చేసుకునే విధంగా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలి

**పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచన**

**గంజాయి రవాణా,విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచాలి**

**ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించే నిబంధనను అమలు చేయాలి**

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**





**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** నేర విచారణ,నేర నిరూపణ, సమర్థవంతంగా చేయడం ద్వారానే నిందితులకు కోర్టు ద్వారా శిక్షలు పడే అవకాశం ఉంటుందని, చాలా రోజుల నుండి పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా పనిచేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఇప్పటి వరకు నమోదైన కేసులలో నాన్‌గ్రేవ్ కేసులు,గ్రేవ్ కేసుల విషయంలో తీసుకోవాల్సిన చర్యలు గురించి అధికారులకు వివరించారు.జిల్లా,రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను,కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్‌టెస్ట్‌లు,వాహన తనిఖీలు నిర్వహించాలని,బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాలపై నిఘా ఉంచాలని వారిపై కేసులు నమోదు చేయాలని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో కలిసి ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకు సూచి బోర్డులు ఫ్లెక్సులను ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రమాదాల నివారణలో భాగంగా ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించే నిబంధనను అమలు చేయాలని సూచించారు.రౌడీ,హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసపత్రాలు అందజేశారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ భీంరావు,డిఎస్పీలు రవీంద్రకుమార్, రఘుచందర్, రాములు, ఎస్బీ,ఐటీకోర్ ఇన్స్పెక్టర్లు అరిఫ్ అలీఖాన్, రఫీక్‌ఖాన్, సిఐలు,రామ్ నర్సింహారెడ్డి, రవి,నిరంజన్ రెడ్డి, కృష్ణారెడ్డి, సురేష్,ఎస్సైలు,డిసిఆర్బీ,ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**మంథని రూరల్ ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కింద నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలంలో విస్తృతంగా పర్యటించారు.మంథని మండలంలోని నాగారం పి.పి.సి,కన్నాల పి.పి.సి ,గుంజపడుగు పి.పి. సి, జడ్పీ హెచ్ఎస్ స్కూల్ , చిల్లపల్లి ఐ .కే. పి. గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమ శాతం 17 రాగానే వెంటనే కొనుగోలు చేసి, సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించే లా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 100 కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కన్నాల గుంజపడుగు గ్రామాలలోని సెంటర్ లను ఈరోజు సాయంత్రం లోపు లిఫ్ట్ చేయాలనీ, వర్షం వస్తే ఇబ్బంది అవుతుంది కాబట్టి వెంటనే పంపాలని ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు.మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యమైన పదార్థాలు మాత్రమే వాడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాఠశాలల్లో ఉన్న సరుకులను కలెక్టర్ పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్నం భోజనం కింద పిల్లలకు అందించే ఆహారం నాణ్యతతో ఉండాలని, పాఠశాలకు సరుకులు వచ్చే సమయంలో నాణ్యతను పరిశీలించి స్వీకరించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. పిల్లలకు అందించే ఆహారం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి పొరపాట్లు జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో అగ్రికల్చర్ ఏ.డి.అంజనీ, సిబ్బంది నరేష్, పద్మ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయున్ని అభినందించిన కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ 2024కు ఎంపికైన ఉపాధ్యాయుడు దూసి కౌండిన్యను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం వాణి ఉన్నత పాఠశాలలో భౌతిక, రసాయ శాస్త్ర ఉపాధ్యాయునిగా పని చేస్తున్న సీనియర్ ఉపాధ్యాయుడు దూసి కౌండిన్య కేంద్ర ప్రభుత్వ శాస్త్ర-సాంకేతిక మంత్రిత్వ శాఖతోపాటు అనుబంధ మంత్రిత్వ శాఖలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ (ఐఐఎస్ఎఫ్) 2024కు ఉపన్యాసకుడిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉపాధ్యాయున్ని అభినందించారు. ఉపన్యాసకులలో దక్షిణ భారత దేశం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఉపాధ్యాయుడు మన జిల్లాకు చెందిన వారు అవడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు తదితరులున్నారు.

# రానున్న మూడు రోజులు రైతులు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రానున్న మూడు రోజుల పాటు అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ అందించే సమాచారం ప్రకారం రానున్న మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, కొనుగోలు కేంద్రాల వద్ద, కల్లాల వద్ద ధాన్యం ఆరబెట్టుకున్న రైతులు అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని, ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## గత ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల సమస్యల పట్ల నిర్లక్ష్యం

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :** గత ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించింది అని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్‌లో జగిత్యాల నియోజకవర్గం చెందిన 8 మంది గల్ఫ్ కార్మికుల గల్ఫ్‌లో మరణించగా వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున 40 లక్షల రూపాయల విలువగల ప్రొసీడింగ్ కాపీలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గల్ఫ్‌కి వెళ్లే వారి సంఖ్య ఉత్తర తెలంగాణ,జగిత్యాల నుండి అత్యధికమని అన్నారు.గత ప్రభుత్వాన్ని అనేక మార్లు గల్ఫ్ సంఘాల ఎన్నారై సంఘాలు నివేదించిన పట్టించుకోలేదని,సిఎం రేవంత్‌రెడ్డి అర్థం చేసుకొని రూ.5 లక్షలు అందజేయడం వల్ల వారి కుటుంబాలు ఆర్థికంగా కొంత భరోసా ఇచ్చారని అన్నారు.గత ప్రభుత్వం రుణమాఫీ 4 ఏండ్లలో 16 వేల కోట్లు చేస్తే,కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో 18 వేల కోట్లు రుణమాఫీ చేసిందని అన్నారు.ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జ్యోతి,కెడిసిసి జిల్లా మెంబర్ ముస్కాల రాంచందర్‌రావు,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,నాయకులు గన్నె రాజిరెడ్డి,కోల శ్రీనివాస్,రవీంధర్‌రావు,నారపాక రమేష్,కౌన్సిలర్లు,వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సెల్ఫ్ డిఫెన్స్‌లో శిక్షణ అవసరం

**- రామగుండం సిపి ఎం.శ్రీనివాస్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సెల్ఫ్ డిఫెన్స్‌లో ప్రతీ ఒక్కరికి శిక్షణ అవసరమని, ముఖ్యంగా బాలికలు, మహిళలు ఆపద సమయంలో తమను తాము రక్షించుకునేందుకు శిక్షణ తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. 9వ జాతీయ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ కుంగ్ ఫూ కరాటే పోటీలు హన్మకొండ కాజీపేటలో కజూమ్ స్పోర్ట్స్ కరాటే-కుంగ్ ఫూ మార్షల్ ఆధ్వర్యంలో ఆదివారం జరుగగా, ఈ పోటీల్లో గోదావరిఖనికి చెందిన హుయాన్-చుంగ్-కుంగ్-ఫూ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ ఎం.రాజేశం ఆధ్వర్యంలో 30 మంది విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. వివిధ విభాగాల్లో కె.నిహారిక, ఎండి.గౌస్, అయాన్, వై.తేజశ్రీ, ఎస్‌కె.రయాన్, జి.లక్ష్మి, జి.రామ్‌లు, ఎం.శ్యాం, అక్షర, సంజీవ్, ఎస్‌కె.ఆర్యాన్ వివిధ పతకాలను సాధించగా, గురువారం రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ విద్యార్థులను అభినందించి, మెడల్స్, సర్టిఫికేట్స్‌ను అందించారు. ఈ సందర్భంగా మాస్టర్ రాములు, విద్యార్థినీ, విద్యార్థులను, తల్లిదండ్రులను సిపి అభినందించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహ సమావేశం

**- పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే**

గోదావరిఖని, ప్రభాతవార్త.

హైదరాబాద్‌లోని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (గాంధీ



భవన్)లో పట్టభద్రుల, ఉపాధ్యాయ మండలి ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి దీపక్ మున్షి నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్కతో కలిసి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలువురు ఎమ్మెల్యేలు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్ అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఇటీవల గుండెపోటుతో మరణించిన గోదావరిఖనికి చెందిన దేవసాని రాజపాపయ్య కుటుంబాన్ని ఆయన పెద్ద కర్మ సందర్భంగా బాల్య మిత్రులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా చిన్ననాటి స్నేహితులు జనగామ తిరుపతి, అతని మిత్ర బృందం సేకరించిన 40వేల రూపాయలు మృతుని కుమార్తె పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేసి, బాండ్‌ను మృతుని భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం కట్ట కుమారస్వామి, తమ్మిశెట్టి సంపత్, రామ్ శంకర్, దాసరి ఓదెలు, వెన్నెం శ్రీనివాస్, తాండ్ర సదానందం, తూడి సురేష్, పసుల అశోక్, శ్యాం సుందర్ తదితరులున్నారు.

# ఉచిత వైద్య శిబిరం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మాచనపల్లి గ్రామంలో డాక్టర్ ఫర్హానుద్దీన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 124 మంది గ్రామస్తులకి వైద్య శిబిరంలో 124 మంది గ్రామస్థులకి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆరుగురు జ్వర పీడితులకు ఆర్‌డిటి కిట్స్ ద్వారా మలేరియా, డెంగీ పరీక్షలు నిర్వహించారు. 5గురు జ్వర పీడితులకు రక్త నమూనాలను సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షల కోసం ల్యాబ్ కి పంపించారు. అదే విధంగా పాపక్కపల్లి గ్రామంలో డాక్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి 69 మంది గ్రామస్తులకి వైద్య పరీక్ష నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 3గురు జ్వర పీడితులను గుర్తించి వారి నుండి రక్త నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు. అలాగే రక్తపోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులు అందజేశారు. అలాగే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన నిర్వహించి తగు సూచనలు చేశారు. డాక్టర్లు రాజేష్ కుమార్, ఫర్హానుద్దీన్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్స్ సదానందం, కుసుమ కుమారి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎంలు సావిత్రి, రమ, పంచాయతీ కార్యదర్శులు ప్రసాద్, నరేందర్ రెడ్డి, ఆశా కార్యకర్తలు రమాదేవి, కవిత, లక్ష్మి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ 8వ వార్డు గోత్రాల కాలనీలో 5 లక్షలతో కల్వర్టు నిర్మాణానికి గురువారం భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ 8వ వార్డు దరూర్ మోతె అనుబంధ ప్రాంతాన్ని జగిత్యాల పట్టణంలో మున్సిపల్‌లో కలపడం జరిగింది.జగిత్యాల పట్టణ పారిశుద్ధ్యం,పచ్చదనంలో ప్రజల బాధ్యత తప్పనిసరి అని,చెత్తబండికి తడిపొడిచెత్త వేరుచేసి ఇవ్వాలని,8వ వార్డులో కార్మికులు,బీద మధ్య తరగతి వారు ఎక్కువ నివసిస్తారని అన్నారు.హమాలీ కార్మికుల కోరిక మేరకు త్వరలోనే గోదాం నిర్మాణం చేపడతామని అన్నారు.సంఘ భవనాలు,పాఠశాలకు రోడ్లు డ్రైనేజీలు ఇతర పనులకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు.పట్టణ మాస్టర్‌ప్లాన్,లేఔట్ తగినట్లుగా నిర్మాణాలు చేపట్టాలని ప్రజలు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,కమీషనర్ చిరంజీవి,స్థానిక కౌన్సిలర్ మల్లవ్వతిరుమల్లయ్య,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# 30న ఐఎన్‌టియుసి జనరల్ బాడీ సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఈ నెల 30న యైటింక్లయిన్‌కాలనీ భవానీ గార్డెన్‌లో ఐఎన్‌టియుసి యూనియన్ ఏరియా జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని యూనియన్ ఆర్జీ 2 వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం 5గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, సెంట్రల్ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని, ఈ సమావేశానికి యూనియన్ నాయకులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త.



లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం మగువ సొమారపు లావణ్య ఆధ్వర్యంలో గౌతమీ నగర్‌లో గురువారం రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వంద మంది శిబిరంలో పాల్గొనగా, వారికి షుగర్, బిపి టెస్ట్‌లను చేసి ఆపరేషన్ కొరకు 20 మందిని రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో మగువ వైస్ ప్రెసిడెంట్ సునీత, బీనా, తిరుమల, సద్గుణ, స్వరూప, జ్యోతి తదితరులున్నారు.

# రాజీవ్ రహదారిపై ప్రమాదాల నివారణకు చర్యలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

రాజీవ్ రహదారి రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఎస్ఐ హరిశేఖర్ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు గురువారం రాజీవ్ రహదారిపై బ్లాక్ స్పాట్స్‌ను వారు హెచ్‌కెఆర్ ఇన్‌ఛార్జి రామకృష్ణతో కలిసి పరిశీలించారు. ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్స్ అయిన మున్సిపల్ జంక్షన్, ఆర్టీసీ బస్టాండ్, మంథని క్రాస్ రోడ్డు వద్దవద్ద లైటింగ్, స్టాపర్స్, సైన్ బోర్డులను ఏర్పాటు చేశారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమ, నిబంధనలను పాటిస్తూ రోడ్డు ప్రమాదాల రహితంగా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దేందుకు సహకరించాలని వారు కోరారు.

# గోదావరి మహా హారతి పోస్టర్ ఆవిష్కరణ

బుగ్గారం,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో దక్షిణ కాశిగా విరజిల్లుతున్న ధర్మపురి గోదావరి మహా హారతి పోస్టర్ ఆవిష్కరణ జగిత్యాల జిల్లా ధర్మపురి పుణ్యక్షేత్రంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న గోదావరి మహా హారతి కార్యక్రమాన్ని ఈనెల 30 శనివారం సాయంత్రం 5 గంటలకు నిర్వహించే గోదావరి మహా హారతి పోస్టర్ ధర్మపురి గోదావరి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుగ్గారం మండల కేంద్రంలో గురువారం రోజున ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూజ్యశ్రీ అతిథేశ్వరనంద పార్వతి స్వామి శ్రీలంక.వ్యవస్థాపక చైర్మన్ మురళీధర్‌రావు పాల్గొంటున్నారు.గోదావరి మహా హారతిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పిల్లి శ్రీనివాస్,మండల ఇంచార్జ్ సుంకం ప్రశాంత్,భారతపు గంగాధర్,కళ్లెం నగేష్,విలాసాగరం పోచరాజు,అక్కల రాజేష్,దుస మహేష్,నక్క సాయి,బొడ్డు రవి,గొండ సంతోష్,అక్కల రమణ,మాదాసు నరేష్,సాన కిరణ్,నూర నవీన్,కూతురు నాగరాజు,కస్తూరి విజయ్,కేతి రంజిత్ గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన డిఈవో రాము

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల డిఈవోగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాము జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.వెంట ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆనంద్‌రావు, నరేందర్‌రావు, అమర్నాథ్ రెడ్డి, ప్రసాద్‌రావు, దేవయ్య, రిటైర్డు ఎంఈవో నారాయణ,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా తనిఖీలు కొరవడిన పర్యవేక్షణ

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాలలో పెట్రోల్ బంకు లపై ఈనెల 22వ తారీఖున వచ్చిన కథనానికి అధికారులు స్పందించి ఏదో వార్త వచ్చింది, తనిఖీ చేసామా అన్నట్లుగా జగిత్యాల శివారులో ఒక పెట్రోల్ బంక్‌ను తనిఖీ చేసి నివేదికను అధికారులకు పంపించడం తనిఖీలన్ని పూర్తయినట్లు బంకులో సమస్యలు లేనట్లుగా వ్యవహరించడం ఏమైనా సమస్యలు ఉన్నాయా వాటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు అనే విషయం వారికే తెలియాలి.బంకులో ఎలాంటి సదుపాయాలు ఉన్నాయి,సమస్యలపై దృష్టి పెట్టకుండా తూతూ మంత్రంగా తనిఖీలు చేసి అధికారులు వెళ్లిపోతున్నారు.ఏదైనా సమస్య పత్రికపరంగా ప్రచురితమైతే తప్ప తాము చేయాల్సిన బ్యాధత మరిచి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.కనీసం 6 నెలలకు ఒకసారి అయినా తనిఖీలు నిర్వహిస్తే వినియోగదారులకి చేరాల్సిన నాణ్యత ప్రమాణాలతో కూడిన పెట్రోల్ డీజిల్ లభిస్తుందని పర్యవేక్షణ లోపంతో బంకు యజమానులు తమ ఇష్టపూర్వకంగా వ్యవహరిస్తూ దురుసుగా ప్రవర్తించడమే కాకుండా దుర్భాషలాడుతున్నారని వినియోగదారులు వాపోతున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని వినియోగదారులు కోరుకుంటున్నారు.

# సమస్యలపై నిర్మాణాత్మక కమిటీ సభ్యులతో సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో నెలకొన్న సమస్యలపై గుర్తింపు సంఘం నిర్మాణాత్మక కమిటీ సభ్యులతో జీఎం బి.వెంకటయ్య జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్యలను నిర్మాణతక కమిటీ సభ్యులు జీఎం దృష్టికి తీసుకు వచ్చారు. ఇందులో ప్రధానంగా సెక్టార్ 3 డిస్పెన్సరీలో డ్యూటీ డాక్టర్ 24గంటలు అందుబాటులో ఉండాలని, వారంలో రోజు వారీగా ఒక్కో స్పెషలిస్ట్ డాక్టర్ డిస్పెన్సరీలో వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, కొంత మంది ఉద్యోగులు సర్ఫేస్‌లో విధులు నిర్వహించిన వారి నుంచి ఇంటర్నల్ ఆడిట్ ద్వారా యుజి భత్యం రికవరీ చేయడం జరిగిందని, వాటిని తిరిగి ఉద్యోగులకు ఇప్పించాలని, హెచ్ఇఎంఎం ప్రమోషన్లు ఈపి గ్రేడర్, హెల్పర్ మొదలైవని పాత పద్ధతిలోనే సీనియారిటీ ప్రకారం భర్తీ చేయాలని, అదేవిధంగా పలు సమస్యలపై జీఎంకు వివరించారు. ఈ సమావేశంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఓసిపి ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, వికెపి ప్రాజెక్ట్ అధికారి నెహ్రు, ఎస్ఓటుజీఎం ఎం.రాముడు, ఏరియా రక్షణాధికారి సంతోష్ కుమార్, డిజీఎం సివిల్ ధనుంజయ, వర్క్‌షాప్ డిజీఎం ఎర్రన్న, డిజీఎం పర్సనల్ ఎస్.అనిల్ కుమార్ ఇతర అధికారులు, నాయకులున్నారు.

## పట్టణాల్లో డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ ఏర్పాటు డిజిటల్ ల్యాండ్ రికార్డుల ఏర్పాటుకు నోడల్ అధికారులను నియమించాలి

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 28, ప్రభాతవార్త:



దేశంలోని 100 పట్టణాలలో ముందస్తుగా పైలెట్ ప్రాజెక్టు కింద డిజిటల్ ల్యాండ్ రికార్డులు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ఆ దిశగా అధికారుల అవసరమైన కార్యాచరణను కట్టుదిట్టంగా అమలు చేయాలని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్ మనోజ్ జోషి అన్నారు గురువారం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్ నక్షా (నేషనల్ జియో స్పెషియల్ నాలెడ్జ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్స్ పై దేశంలోనే వివిధ రాష్ట్రాల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు,అదనపు కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు...కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్ మాట్లాడుతూ, డిజిటల్ ఇండియాలో భాగంగా భూ రికార్డులను డిజిటలైజ్ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ముందస్తుగా 100 పట్టణాల్లో నక్షా (నేషనల్ జియో స్పెషియల్ నాలెడ్జ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్స్) కార్యక్రమం పైలట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నామని అన్నారు. పట్టణ ప్రాంతాలలో నక్షా కార్యక్రమ అమలు కోసం నోడల్ అధికారిని ప్రత్యేకంగా నియమించి, వారి కాంటాక్ట్ వివరాలు అందజేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో భూ రికార్డులు డిజిటల్ చేసేందుకు వీలుగా అవసరమైన మ్యాన్ పవర్, కార్యాలయాలు, సామాగ్రి ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలని తెలిపారు. ప్రతి రాష్ట్రంలో రాష్ట్ర స్థాయి నక్షా కమిటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఎంపిక చేసిన అర్బన్ ప్రాంతాలలో భూ రికార్డుల సర్వే కోసం క్షేత్ర స్థాయిలో అవసరమైన బృందాలు సర్వేయర్లు,వాహనాలు సామాగ్రి మొదలగు ఏర్పాట్ల ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు.పట్టణ ప్రాంతాలలో ఆస్తి పన్ను, ఇతర పన్ను వసూళ్లకు సంబంధించిన రికార్డుల సహాయంతో భూముల సర్వే ప్రక్రియ చేపట్టాలని, సర్వేకు న్యాయబద్ధమైన ఆమో దం ఉండేలా చూసుకోవాలని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 10 మున్సిపాలిటీల్లో రీ సర్వే చేసి భూ రికార్డులను డిజిటలైజ్ చేయడం జరుగుతుందని, మన రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ పట్టణం , నాంపల్లి తిప్పాపూర్ శాత్ర జు పల్లి , సంకేపల్లి గ్రామాలలో భూ రికార్డులకు సంబంధించి రిసర్వే చేసి వివరాలను డిజిటల్ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ కీయ్యా నాయక్, డి ఆర్ డి ఓ శేషాద్రి, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, టౌన్ ప్లానింగ్ అధికారి అన్సర్, ఏ.డీ లాండ్స్ అండ్ సర్వే రికార్డ్స్ బాలచందర్ సంబంధించిన తదితరులు పాల్గొన్నారు.

## గోపా ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవా ర

_పట్టణంలోని గర్ల్స్ హై స్కూల్ ప్రభుత్వ పదో తరగతి విద్యార్థులకు గోపా ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ ను పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా నాగుల శ్రీనివాస్ మాట్లాడుతూ మార్చి నెలలో జరగబోయే పదవ తరగతి పరీక్షలకు అత్యుత్తమ జిపిఏ సాధించాలని పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగిందన్నారు.183 మంది పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ స్టడీ మెటీరియల్స్ విద్యార్థులకు ఎంతో గాను ఉపయోగపడుతుందని అన్నారు. పదవ తరగతి ఫలితాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానాన్ని సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలబడాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గోపా అధ్యక్షులు కంచర్ల అమరేందర్ గౌడ్ గోపా జిల్లా వైస్ ప్రెసిడెంట్ పాముల దేవయ్య గౌడ్ గోపా పట్టణ ఈ సి మెంబర్ బుత్తయ్య గౌడ్ మరియు,పాఠశాల ఉపాధ్యాయురాలు శారద మేడం ,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



## మోడల్ స్కూల్ విద్యార్థులకు వృత్తి శిక్షణ సర్టిఫికేట్లు

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు వృత్తి విద్యా శిక్షణ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసి జిల్లా విద్యాశాఖ అధికారి నుంచి సర్టిఫికేట్లు అందుకున్నారు. మీడియా, వినోదం, దుస్తులు, కుట్టుశిక్షణ వంటి వివిధ రంగాలలో శిక్షణ పొందిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ అనిత, వృత్తి శిక్షకులు అభినందించారు. కమలాపూర్ మోడల్ స్కూల్ కు చెందిన ఒకేషనల్ విద్యార్థులు దివ్య, సిరివెన్నెల, అక్షయ, సిరిచందన, మనీషా( మీడియా ఎంటర్‌టైన్‌మెంట్), ధనశ్రీ, సుప్రియ, నవ్య శ్రీ, (ఆపేరల్ కుట్టుశిక్షణ) గత దసరా సెలవులలో ఇంటర్న్‌షిప్ శిక్షణ తీసుకోని శిక్షణ పొందిన విద్యార్థులకు బుధవారం ప్రభుత్వం నుంచి వచ్చిన సర్టిఫికేట్లను జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రస్తుత పరిస్థితుల్లో వృత్తి విద్యలునేర్చుకోవాల్సిన ఆవశ్యత ఎంతైనా ఉందని, అవి జీవనోపాధిని కూడా కల్పిస్తాయని పేర్కొన్నారు. జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా సర్టిఫికేట్లను అందుకున్న విద్యార్థులను దూడెల్ స్కూల్ ప్రిన్సిపల్ అనిత, ఒకేషనల్ ట్రైనర్, ప్రవీణ్, లీనా, ఉపాధ్యాయ బృందం అభినందించారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులు, శిక్షకులకు కొత్త నైపుణ్యాలను సంపాదించడానికి, వారి ఉపాధీని పెంచడానికి అవకాశాన్ని అందించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. వారు తమ భవిష్యత్ ప్రయత్నాలకు ప్రయోజనకరంగా ఉంటుందని వారు విశ్వసిస్తున్న ధృవీకరణ పత్రాలను అందించినందుకు జిల్లా విద్యా అధికారికి కృతజ్ఞతలు తెలిపారు.

## యువత గ్రంథలయాలను సద్వినియోగం చేసుకోవాలి

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండల శాఖ గ్రంథాలయంలో బిఎన్ రావు ఫౌండేషన్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన స్టడీ మెటిరియల్ పుస్తకాలను గ్రంథపాలకునికి అందించారు. ఈ కార్యక్రమంలో బిఎన్ రావు ఫౌండేషన్ అధ్యక్షులు బిఎన్ రావు మాట్లాడుతూ... బోయినిపల్లి మండల కేంద్రాన్ని దత్తత తీసుకోని దశల వారీగా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తానని తెలిపారు. గత కరోనా టైం నుంచి ఇప్పటి వరకు ఎన్నో మెడికల్ క్యాంపులు నిర్వహించి కీళ్ళవాతంతో నడవలేక బాధపడుతున్న నిరుపేదలైన ఎంతో మంది పేదవారికి మా ఫౌండేషన్ ద్వారా ఉచితంగా వైద్య సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆదిలాబాద్, కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాలోని అన్ని పబ్లిక్ గ్రంథాయాలకు పోటీ పరీక్షల పుస్తకాలను డొనేట్ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఎన్ రావుతో పాటు ఫౌండేషన్ సభ్యులు గంగ, బోయినిపల్లి మండల కేంద్రానికి చెందిన గుంటి శంకర్, కన్నం రాజు, మాడిశెట్టి శ్రీనివాస్, నరేందర్, పెగ్గర్ల మహేందర్, లింగంపల్లి బాబు, కమటం కృష్ణవంశీ, ధరణి, కృష్ణవేణి, పాఠకులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఎహెచ్‌ఎస్‌లో జ్యోతీరావుపూలే వర్ధంతి

గూడూరు, నవంబర్ 28, ప్రభాతవార్త

ప్రథమ సామాజిక ఉద్యమకారుడు, సంఘ సేవకుడు మహాత్మా జ్యోతిరావుపూలే 134వ వర్ధంతిని గురువారం ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో గురువారం గూడూరులో నిర్వహించారు. ఈమేరకు స్థానిక గిరిజన బాలుర ఆశ్రమోన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత సమాజానికి జ్యోతిరావుపూలే అందించిన సేవలను, చేపటిన్టన సంఘ సంస్కరణ కార్యక్రమాల గురించి గుర్తు చేసుకున్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ

-గురుకుల విద్యార్థుల ప్రాణాలతో ఆడుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం

-ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:




గురుకులాలలో చనిపోయిన విద్యార్థుల రాష్ట్ర ప్రభుత్వ మరణాలు అని అని ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర మారవేణి రంజిత్ కుమార్ అన్నారు. గురుకులాలలో మరణించిన విద్యార్థులకు గురువారం సాయంత్రం తెలంగాణ తల్లి విగ్రహం నుండి ఏబీవీపీ రంజిత్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడవకముందే గురుకులాలలో 51 మంది విద్యార్థులు మరణించారని అన్నారు. విద్యార్థుల మరణాలు ప్రభుత్వ హత్యలేనని అన్నారు.గురుకుల హాస్టల్ లల్లో విద్యార్థుల మరణాలపైన వారి సమస్యలపైన హై కోర్టు సిట్టింగ్ జడ్జి తో విచారణ చేయించాలన్నారు. గత ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఏ విధంగా ఆడుకుందో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుంది అన్నారు.కనీస వసతులు లేక విద్యార్థులు అష్ట కష్టాలు పడుతున్నారు మధ్యాహ్న భోజనం వల్ల ఫుడ్ పాయిజన్ ఐ ఎంతోమంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు ఒకే సంవత్సరంలో 886 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ గురయ్యారు తెలిపారు.వారు మృత్యుని జయించి బతికారు ఒక సంఘటన జరిగి మరవకముందే ఇంకో సంఘటన జరుగుతుంది.ఈ రాష్ట్రంలో మద్యానికి మంత్రి ఉన్నాడు కానీ విద్యకు మంత్రి లేడు ఈ ప్రభుత్వం విద్యార్థుల గురుంచి అసలు పట్టించుకోవడం లేదు మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేని భోజనం వడ్డిస్తున్నారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ లోపెల్లి రాజు రావు విభాగ్ లా ఫోరమ్ కన్వీనర్ సమానపల్లి ప్రశాంత్ రామకృష్ణ అభిలాష్ కార్తీక్ ఈశ్వర్ ముకేశ్ భార్గవ్ మనోజ్ అభిరామ్ తదితరులు పాల్గొన్నారు

## చెత్త సేకరణకు కొత్త ట్రాక్టర్లు ప్రారంభం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణ అభివృద్ధిలో భాగంగా చర్చ సేకరణకు ఐదు కొత్త డాక్టర్లను మున్సిపల్ నిధుల నుండి కొనుగోలు చేయడం జరిగిందని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ తెలిపారు. మున్సిపల్ పరిధిలో నూతన 5 ట్రాక్టర్లను మున్సిపల్ చైర్ పర్సన్ ప్రారంభించారు .ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణంలో పారిశుద్ధ సేవలు మరింత మెరుగని సేవలు అందించాలని చెత్త సేకరణకు కొత్త వాహనాలను కొనుగోలు చేయడం జరిగిందన్నారు.వానాకాలంలో సకాలంలో పంపించాలనే ఉద్దేశంతో అధికారులతో పాలకవర్గ సభ్యులతో చర్చించి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి 50 లక్షల రూపాయలతో 5 మహేంద్ర ట్రాక్టర్లను కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. వ్యాపార నివాస ప్రాంతాల నుండి వెలువడే రోజువారి చెత్తను తమ ప్రాంతాలకు వచ్చే మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు అందించి బహిరంగ ప్రదేశాలలో ఎక్కడా కూడా చెత్తపడవేయకుండ , ఇతరులు ఎవరూ కూడా చెత్త పడ వేయనియకుండ తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి లావణ్య , కౌన్సిలర్ భూక్య రెడ్డి నాయక్ ,లింగంపల్లి సత్యనారాయణ ,వేముల రవి, ఆకుల కృష్ణ (చిన్న) , పోచవేని ఎల్లయ్య ,అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ అడ్డగట్ల మురళి , డి ఈ వాణి గారు, సానిటరీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఇతర అధికారులు సిబ్బంది మరియు కార్మికుల పాల్గొన్నారు